మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 25 మంగళవారం 24 - 06 - 2025 పేజీలు: 8 వెల: 4

## భావితరాలకు స్ఫూర్తి ఒలంపిక్ జ్యోతి




3లో..



### యుద్ధంలో కనిపించకుండా పోయిన

## భారతీయుడు

- విదేశాంగ శాఖ జోక్యం చేసుకోవాలని కుటుంబం విజ్ఞప్తి

మన గళం, న్యూఢిల్లీ : ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, బీహార్‌కు చెందిన యువ ఇంజనీర్ ఒకరు ఇరాన్‌లో అదృశ్యం కావడం కలకలం రేపుతోంది. సివాన్ జిల్లా, ముఫఫసిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రమాపాలి గ్రామానికి చెందిన సిరాజ్ అలీ అన్సారీ (25) ఆచూకీ లభించకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సిరాజ్ ఒక పెట్రోలియం కంపెనీలో క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్‌గా పనిచేస్తుండగా, ప్రస్తుతం ఇరాన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. సిరాజ్ తండ్రి హజరత్ అలీ 2 లో..


### క్రూడాయిల్ ను ఇరాన్ ఆపేస్తే

## భారత్‌కి ఇబ్బంది లేదు

- చమురు ధరలు పెరిగితే సామాన్యుడిపై భారం తప్పదు
- అమెరికా దాడులతో క్రూడాయిల్ ధరలు భగ్గుమన్నాయి
- కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ కీలక ప్రకటన




మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఇరాన్ యుద్ధంలోకి అమెరికా ఎంట్రీ కావడం-గేమ్‌ఛేంజర్ అవుతుందా? దాడులు చేసిన తర్వాత, ట్రంప్ శాంతిమంత్రం జపించినా, అంతా కూల్ అవుతుందా? ప్రపంచం మీద ఇరాన్ కొత్తగా దాడులు చేయాల్సిన అవసరం లేదు. క్రూడాయిల్ సరఫరా ఆపేస్తామంటే చాలు, మనం హడలిపోతాం.. ఎందుకంటే, క్రూడాయిల్ సరఫరాను ఇరాన్ ఆపేస్తే, అంతర్జాతీయంగా సమస్య వస్తుంది. ఒకవైపు హోర్ముజ్ జలసంధి మార్గం మూసివేత.. మరోవైపు క్రూడాయిల్ నిలిపివేతతో.. ధరలు అమాంతం పెరిగితే, మనదేశంలోనూ ధరలు పెరుగుతాయనే ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల 2 లో..



### రైల్వేలో భారీగా ఉద్యోగాలకు

## నోటిఫికేషన్

మన గళం, న్యూఢిల్లీ : రైల్వేలో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఇండియన్ రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్నీ రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న టెక్నీషియన్ పోస్టుల భర్తీకి రైల్వే శాఖకు చెందిన రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు.. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేస్తుంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 6,180 టెక్నీషియన్ పోస్టులను భర్తీ 2లో..

### జగన్‌కు మనుషుల

# ప్రాణాలంటే లెక్క లేదా..?

- వైసీపీని చూస్తుంటే రాజకీయాలు దిగజారిపోయాయన్న ఆవేదన కలుగుతోంది
- జగన్‌కు మానవత్వం లేదు.. హింసను ప్రేరేపిస్తున్నారు
- రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత సంచలన వ్యాఖ్యలు





మన గళం, అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీని చూస్తుంటే రాజకీయాలు దిగజారిపోయాయన్న ఆవేదన కలుగుతోందని అన్నారు. జగన్‌కు మానవత్వం లేదు.. హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ (సోమవారం) ఏపీ సచివాలయంలో హెూంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించామని స్పష్టం చేశారు. పరామర్శకు వెళ్తూ జగన్ రోడ్‌షో చేశారని ధ్వజమెత్తారు. ఉదయం పదిన్నరకు తాడేపల్లి నుంచి బయల్దేరిన జగన్.. సాయంత్రం 4 గంటలకు రెంటపాళ్ల చేరుకున్నారని తెలిపారు. జగన్ కావాలనే బలప్రదర్శన చేసుకుంటూ వెళ్లారని చెప్పుకొచ్చారు. జగన్ వాహనం కింద ఓ వ్యక్తి పడిన ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దయ, జాలి లేకుండా అతడ్ని ముళ్ల పొదల్లో పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు హెూంమంత్రి అనిత. సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే బతికేవారని హెూంమంత్రి అనిత అన్నారు. దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. జగన్‌కు రాజకీయ లబ్ధి తప్పించి మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఇద్దరు చనిపోయినా పర్యటన కొనసాగించారని ఫైర్ 2 లో..



### ఇంద్రకీలాద్రిలో

## కీలక మార్పులు

మన గళం, విజయవాడ : ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల్లో కొన్ని మార్పులు చేపట్టబోతున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. అందుకు సంబంధించిన అభివృద్ధి పనులు మరింత త్వరగా చేసేందుకు నగర మున్సిపల్ కమిషనర్‌తోపాటు ఎంపీ, ఎమ్మెల్యేలంతా 2లో..

### కూటమి ప్రభుత్వం డైవర్షన్

## పాలిటిక్స్ చేస్తోంది



మన గళం, అమరావతి : సత్తెనపల్లిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ఏ2గా చేర్చడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లోని 2లో..



### ఇక క్యూలైన్లలో వేచి ఉండాల్సిన

## అవసరం లేదు

మన గళం, తిరుమల : తిరుమల వెళ్లే భక్తులకు ఇది పెద్ద శుభవార్త అని చెప్పాలి. ఎందుకంటే..ఇకపై శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం క్యూలలో వేచి ఉండాల్సిన అవసరం లేదు..! తిరుమల లడ్డూ కౌంటర్లలో రద్దీని, సమయాన్ని తగ్గించేందుకు టీటీడీ 2 లో..



### విద్యావంతులు

## రాజకీయాల్లోకి రావాలి

మన గళం, బాపట్ల: నాణ్యమైన విద్యా, ఉపాధి కల్పించటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలని కోరారు. విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తేనే మార్పు సాధ్యమని వ్యాఖ్యానించారు. సోమవారం బాపట్ల జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఇంకొల్లు వద్ద డీవీఆర్ సైనిక్ స్కూల్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ 2లో..

## నా పర్యటనకు ఆంక్షలెందుకు?

- సింగయ్య మృతి వ్యవహారంపై స్పందించిన జగన్
- చంద్రబాబు రాజకీయాలను దిగజార్చారంటూ జగన్ ఫైర్
- మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచామని వెల్లడి



మన గళం, పల్నాడు జిల్లా జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు తన తీరుతో రాజకీయాలను మరింత దిగజార్చారని ఆరోపిస్తూ, పలు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తన పర్యటనలపై ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారని, కార్యకర్తలు తనను కలవకుండా ఎందుకు కట్టడి చేస్తున్నారని జగన్ ప్రశ్నించారు. "గతంలో మీరు గానీ, మీ మిత్రుడు పవన్ కల్యాణ్ గానీ పర్యటనలు చేసినప్పుడు మేమెప్పుడైనా ఇలాంటి ఆంక్షలు విధించామా?" అని నిలదీశారు. ప్రతిపక్ష 2 లో..

# యుద్ధంలో కనిపించకుండా పోయిన భారతీయుడు

మొదటి పేజీ తరువాయి

తెలిపిన వివరాల ప్రకారం, సిరాజ్ సౌదీ అరేబియా మీదుగా జూన్ 9న ఇరాన్ చేరుకున్నారు. అయితే, అతడు అక్కడికి వెళ్లిన కొన్ని రోజులకే ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమై ఘర్షణ వాతావరణం నెలకొంది. సిరాజ్‌తో చివరిసారిగా జూన్ 17న మధ్యాహ్నం 2 గంటల సమయంలో మాట్లాడినట్లు హజరత్ అలీ చెప్పారు. అప్పటి నుంచి సిరాజ్ ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తోందని, ఆయన నుంచి ఎలాంటి సమాచారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరిసారి మాట్లాడినప్పుడు, తాను సురక్షితంగానే ఉన్నానని, కానీ తాను ఉంటున్న ప్రదేశానికి కేవలం కిలోమీటరు దూరంలో బాంబు దాడులు జరుగుతున్నాయని సిరాజ్ చెప్పాడు" అని హజరత్ అలీ గుర్తుచేసుకున్నారు. "ఆ రోజు నుంచి వాడి దగ్గర నుంచి ఎలాంటి కబురు లేదు. మాకు చాలా ఆందోళనగా ఉంది" అని ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. సిరాజ్ అదృశ్యంతో తీవ్ర ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు, సివాన్ జిల్లా మేజిస్ట్రేట్ ఆదిత్య ప్రకాశ్ కు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. సిరాజ్‌ను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని వారు కోరారు. సిరాజ్ బాబాయిలు షకీల్ అహ్మద్ అన్సారీ, అక్తర్ అలీ అన్సారీ కూడా ప్రభుత్వ సహాయం కోసం విజ్ఞప్తి చేస్తున్నారు.

# క్రూడాయిల్ ను ఇరాన్ ఆపేస్తే భారత్‌కి ఇబ్బంది లేదు

మొదటి పేజీ తరువాయి




శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కీలక ప్రకటన చేశారు. మొత్తంగా.. పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు గండం ఏర్పడింది. అమెరికా దాడులతో క్రూడాయిల్ ధరలు భగ్గుమన్నాయి.. 78 డాలర్లకు పైగా బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ట్రేడవుతోంది.. అయితే.. చమురు ధరలు పెరిగితే సామాన్యుడిపై భారం తప్పదని పేర్కొంటున్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం, ఇరాన్‌లోని అణు కేంద్రాలపై అమెరికా బాంబు దాడులతో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌కు చమురు సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదన్నారు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి భయాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. దేశంలోని చమురు కంపెనీల దగ్గర సరిపడా నిల్వలు ఉన్నాయని, వివిధ మార్గాల ద్వారా ఇంధన సరఫరాలు నిరంతరాయంగా అందుతున్నాయన్నారు కేంద్రమంత్రి. హార్ముజ్ మార్గం బంద్దైనా భారత్‌కి ఇబ్బంది లేదు.. వేరే మార్గాల్లో భారత్‌కు క్రూడాయిల్ వస్తుంది.. 2 మిలియన్ బారెళ్లలోపే హార్ముజ్ గుండా దిగుమతి చేసుకుంటాం.. భారత్‌కు వేరే మార్గాలనుంచి 4 మిలియన్ బారెళ్ల క్రూడాయిల్ వస్తుంది. మన కంపెనీల దగ్గర మూడువారాల నిల్వలు ఉన్నాయి.. ఇతర మార్గాల్లో క్రూడాయిల్ దిగుమతిపై దృష్టి పెడతాం అంటూ కేంద్రమంత్రి పేర్కొన్నారు.

# రైల్వేలో భారీగా ఉద్యోగాలకు నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి

చేయనుంది. మొత్తం పోస్టుల్లో టెక్నీషియన్ గ్రేడ్ సిగ్నల్ పోస్టులు 180, టెక్నీషియన్ గ్రేడ్-పోస్టులు 6,000 వరకు ఉన్నాయి. అందిన సమాచారం మేరకు జూన్ 28వ తేదీన నోటిఫికేషన్ విడుదలకానుంది. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు జూన్ 28వ తేదీ నుంచే ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోండి.. సికింద్రాబాద్ సహా.. అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీగఢ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.. ఆర్‌ఆర్‌బీ రీజియన్లలో టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేయనుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు జులై 28, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రాత, వైద్య పరీక్షలు తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో జారీ అయిన షార్ట్ నోటిఫికేషన్ ప్రకారం.. 2025, జులై 1 నాటికి గ్రేడ్ 1 అభ్యర్థులకు వయోపరిమితి 18 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి. గ్రేడ్ 3 అభ్యర్థులకు 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. అయితే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఉండవల్సిన అర్హతలు, వయోపరిమితితోపాటు ఎంపిక ప్రక్రియ, దరఖాస్తు ఫీజు వంటి తదితర వివరాలు త్వరలోనే విడుదలయ్యే వివరణాత్మక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోవచ్చు. అలాగే రీజియన్ల వారీ ఖాళీలు, విద్యార్హత, రాత పరీక్ష, సిలబస్ తదితర పూర్తి వివరాలు అందులోనే ఉంటాయి.

## కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది

వాహనం చక్రాల కింద పడి సింగయ్య మృతి చెందినట్లు కొన్ని వీడియోల ఆధారంగా పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు వాహన డ్రైవర్‌తో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేయగా, అందులో జగన్‌ను రెండో నిందితుడిగా పేర్కొన్నారు. ఈ పరిణామంపై వైసీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, ఆయన్ను అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపాలని కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు. ప్రజల దృష్టిని తమ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇలాంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ నెల 18వ తేదీన జరిగిన ఘటనలో సింగయ్య మృతికి జగన్ కారు కారణం కాదని ఎస్పీయే చెప్పారని, కానీ 22వ తేదీన ఒక ఫేక్ వీడియోను బయటకు తెచ్చి, జగన్ కారు వల్లే ప్రమాదం జరిగిందని కట్టుకథ అల్లుతున్నారని రోజా ఆరోపించారు.

# నా పర్యటనకు ఆంక్షలెందుకు?

మొదటి పేజీ తరువాయి

నాయకుడిగా పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లడం, రైతులు, ప్రజలకు సంఘీభావం తెలపడం తప్పా అని ప్రశ్నించారు. జడ్ ప్లస్ కేటగిరీ భద్రత అనేది మాజీ ముఖ్యమంత్రులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని తమకు నచ్చినప్పుడు ఉపసంహరించుకునే అధికారం ఏ ప్రభుత్వానికీ ఉండదని జగన్ స్పష్టం చేశారు. "మీకు మూడ్ వచ్చినప్పుడు భద్రత ఇస్తాం, లేనప్పుడు ఉపసంహరించుకుంటాం అనడానికి ఇది మీ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉండదు. ఇది నాకైనా, మీకైనా వర్తించే ప్రోటోకాల్" అని స్పష్టం చేశారు. జడ్ ప్లస్ భద్రత కలిగిన మాజీ ముఖ్యమంత్రి పర్యటన గురించి ముందుగానే సమాచారం ఇచ్చిన తర్వాత, అందుకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని గుర్తుచేశారు. తన పర్యటన సందర్భంగా రూట్ మ్యాప్ ఇచ్చినప్పటికీ, పైలట్ వాహనాలు, రోప్ పార్టీలు వంటి భద్రతా ఏర్పాట్లు ఎందుకు కొరవడ్డాయని జగన్ ప్రశ్నించారు. "జనం ఎక్కువగా ఉన్నప్పుడు, జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రి వాహనం చుట్టూ రోప్ పార్టీ ఉండాల్సిన అవసరం లేదా? ఒకవేళ భద్రత కల్పించి ఉంటే, వాహనం కింద మనుషులు ఎలా పడగలుగుతారు? మీరు భద్రత కల్పించలేదన్నది నిజమా, లేక వాహనం కింద ఎవరూ పడలేదన్నది నిజమా?" అని ఆయన నిలదీశారు. జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రికి బుల్లెట్ ప్రూఫ్ వాహనం, ప్రభుత్వ డ్రైవర్‌ను కేటాయించడం కూడా ప్రోటోకాల్‌లో భాగమేనని జగన్ తెలిపారు. "మీరు సరైన బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇవ్వకపోతే, ప్రభుత్వ అనుమతితో నా సొంత డబ్బుతో వాహనం కొనుక్కున్నాను. డ్రైవర్‌ను మీరే ఇచ్చారు. మరి మీ ప్రభుత్వ డ్రైవర్ నడుపుతున్న వాహనానికి, మీరు ఏర్పాటు చేయాల్సిన పైలట్, రోప్ పార్టీల భద్రతా ఏర్పాట్లకు మీదే కదా బాధ్యత?" అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆరోజు ఎస్పీ ఇచ్చిన స్టేట్‌మెంట్ సంగతి ఏమిటని కూడా జగన్ ప్రస్తావించారు.

# ఇంద్రకీలాద్రిలోకీలక మార్పులు

మొదటి పేజీ తరువాయి

కలిసి సమిష్టి నిర్ణయం తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇచ్చారన్నారు. అమ్మవారి ఆలయనికి వచ్చే భక్తుల పార్కింగ్ ఏర్పాట్లపై 2047 నాటికి మాస్టర్ ప్లాన్ ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తులకు హోల్డింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసిజర్‌లో భాగంగా అన్న వితరణలో పూర్తి క్వాలిటీ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే ప్రసాదాలు పూర్తి స్థాయి క్వాలిటీతో ఉండాలని నిర్ణయించామన్నారు. అదే విధంగా ఇంద్రకీలాద్రిపై చెట్లను పెంచే కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు వివరించారు. భక్తులు సేద తీరేందుకు ప్రత్యేకంగా



బల్లలు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేశ ఖండనశాలలను ఏర్పాటును సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ఎండోమెంట్ కమిషనర్ హాజరవుతారన్నారు. ఇంజనీరింగ్ విభాగం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని.. వాటిపై అందరితో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

అయితే ఆలయానికి చెందిన కొన్ని స్థలాలు వివాదాల్లో ఉన్నాయని వివరించారు. వాటిలో కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించినవి కాగా.. మరికొన్ని ఇరిగేషన్ శాఖకు సంబంధించినవని సోదాహరణగా తెలిపారు. వీటిపై జూన్ 28వ తేదీన జరగనున్న సమావేశంలో సమగ్రంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. మాస్టర్ ప్లాన్ రాగానే అభివృద్ధి పనులు మరింత త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. దసరా నవరాత్రులు అనంతరం కృష్ణ పుష్కరాలు నాటికి అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు.

# ఇక క్యూలైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేదు

మొదటి పేజీ తరువాయి

చర్యలు చేపట్టింది. డిజిటల్ విధానంలో టిక్కెట్లు కొనుగోలు చేయగల కొత్త కియోస్క్‌లను టిటిడి ఏర్పాటు చేసింది. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ విధానాన్ని ఆదివారం ప్రారంభించింది టిటిడి. ఇందుకోసం భక్తులు తమ దర్శన టికెట్ నంబర్‌ను నమోదు చేసి, మీకు కావాల్సిన లడ్డూల సంఖ్యను ఎంపిక చేసుకుని యూపీఐ ద్వారా నగదు చెల్లించాలి. ఆ రసీదును లడ్డూ కౌంటర్‌లో ఇస్తే లడ్డూలను అందిస్తారు. ఈ విధానాన్ని కొద్ది రోజులు పరిశీలించనున్నారు. ఏవైనా లోటు పాట్లు ఉంటే దాన్ని బట్టి సవరణలు చేస్తారు. భక్తులు కావాలంటే 10 నుంచి 15 లడ్డూల వరకు పొందవచ్చు. అయితే, లడ్డూల నిల్వను బట్టి ఈ సంఖ్య మారుతుందని గమనించగలరు.. దర్శన టికెట్ లేని వారు ఆధార్ నంబర్ ఉపయోగించి రెండు లడ్డూలు పొందవచ్చు. యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్ కియోస్క్‌లు లడ్డూ కౌంటర్ సమీపంలో ఉన్నాయి. విచారణ కేంద్రం, కేంద్రం, శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్‌లో కూడా కియోస్క్‌లు అందుబాటులో ఉంటాయి. ఇదిలా ఉంటే, తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి సర్వదర్శనానికి అన్ని కంపార్ట్ మెంట్లు నిండి బయట కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. ఆదివారం అర్ధరాత్రి వరకు 87,254 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. 33,777 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. హుండీ ఆదాయం రూ.4.28 కోట్లు వచ్చింది. టైమ్ స్లాట్ దర్శనానికి సుమారు 6 గంటలు, టికెట్లు లేని భక్తులకు 24 గంటల సమయం పడుతోంది

# జగన్‌కు మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా..?

మొదటి పేజీ తరువాయి

అయ్యారు. బెట్టింగ్‌లో అప్పులపాలై చనిపోయిన వ్యక్తికి విగ్రహం పెట్టించారని చెప్పుకొచ్చారు. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా జగన్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జగన్‌కు ఇంకా సీఎం కుర్చీలో కూర్చోవాలనే దురాశ ఉందని చెప్పారు. జగన్ వాహనం కిందపడే సింగయ్య నలిగిపోయినట్లు వీడియో ఉందని అన్నారు. సింగయ్య మృతిని వైసీపీ నేతలు నిస్సిగ్గుగా సమర్థిస్తున్నారని చెప్పారు. చనిపోయింది తమ పార్టీ కార్యకర్తేగా అంటున్నారని తెలిపారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తుడని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో జగన్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. జగన్ కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు హోంమంత్రి అనిత. 'నాయకులు అనే వారు ఎంతో బాధ్యతగా ఉండాలి. పరిస్థితులు జగన్ వచ్చాక ఇంతగా దిగజారిపోయాయా అనిపిస్తోంది. హింసను చేస్తూ దాన్ని జగన్ సమర్థించుకుంటున్నారు. పొదిలిలో వైసీపీ అరాచకం చూశాం ....ఆ వెంటనే రెంటపల్లె వెళ్తాం అన్నారు. వెంటనే మేము నోటీస్ ఇచ్చాం. ఇంతమందితోనే వెళ్లాలని చెప్పాం. పరామర్శకు వెళ్లే వ్యక్తి ఒక రోడ్ షో చేశారు. జగన్ నిర్లక్ష్యం కారణంగా సింగయ్య, రెడ్డి అనే వాళ్లు చనిపోయారు. గతేడాది జూన్ 4 తర్వాత బెట్టింగ్‌లో చనిపోయిన వ్యక్తి విగ్రహం కోసం వెళ్లి ఇద్దరు చనిపోవడానికి కారణం అయ్యాడు. సినిమాలో చెప్పిన డైలాగ్‌లు బయట నిజం చేస్తాం అంటే ఎలా. పరామర్శకు వెళ్లే వ్యక్తికి 7గంటల పాటు రోడ్ షో అవసరమా? పరామర్శను బలప్రదర్శనగా మార్చుకుంటారా? జగన్ , అతని మనుషులు రాజకీయాలను దిగజారుస్తున్నారు. మానవత్వం



లేకుండా హింసను ప్రేరేపిస్తున్న రాజకీయ నాయకులను ఏమనాలో కూడా అర్థం కావట్లేదు. సమాజంలో జగన్ లాంటి మనుషులు ఉండటం అవసరమా అని ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయాలి' అని హోంమంత్రి అనిత కోరారు.

# విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి

మీడియాతో మాట్లాడారు. గురువులు దేవుడితో సమానమని.. అందరిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. తల్లులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పహల్గామ్‌లో అన్యాయంగా భారత పర్యాటకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ టెర్రరిస్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సరైన గుణపాఠం చెప్పారని అన్నారు మంత్రి నారా లోకేష్. సైనికులను జాగ్రత్తగా చూసుకుని వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మనకు పరీక్షలు పెట్టే దేవుడే.. వాటిని జయించే శక్తిని కూడా ఇస్తారని చెప్పుకొచ్చారు. తెలుగుదేశం 20 సంవత్సరాల పాటు మంగళగిరిలో గెలవలేదని అన్నారు. తాను కూడా మంగళగిరిలో మొదటిసారి పోటీ చేసి ఓడిపోయానని... ఆ తర్వాత ఐదేళ్లు కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిచానని గుర్తుచేశారు. తాను ఓడిపోయినప్పుడు ఎందరో హేళన చేశారని.. కానీ తాను బాధపడలేదు...గెలిచి చూపించానని ఉద్ఘాటించారు. ఎవరూ నిరుత్సాహపడొద్దు.. విజయం సాధించి



చూపించాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# జిల్లా కమిటి ఎన్నిక



మన గళం,కర్నూలు సిటి : హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బసవరాజు ఆదేశాల మేరకు ఉపాధ్యక్షుడు పిల్లాడి రుద్రయ్య సూచన మేరకు కర్నూలు జిల్లా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహ కార్యదర్శి సల్ల రమేష్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాతా సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కర్నూలు జిల్లా అధ్యక్షుడి గా టి. వి.సురేష్ బాబు , ఉపాధ్యక్షులు గా జయశ్రీ ఆనంద్ , ప్రధాన కార్యదర్శిగా వి. విజయ్, సహ కార్యదర్శి గా బి. జనార్ధన్ , సహాయ కార్యదర్శి గా ఎస్.శ్రీనివాసులు , ప్రచార/ సమాచార కార్యదర్శి గా జగదీశ్వరాచారి , ఈ సి మెంబెర్స్ గా వి.వి.నాయుడు , టీ.కోటి శరభయ్య , సోమేష్ , సుంకన్న , ఎస్. సురేంద్ర లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈపూరి మోహన్, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కేంద్రంలో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



మనగళం, కర్నూలు జిల్లా లో మూడు మండలాలలో కర్నూలు ఓర్వకల్లు కల్లూరులలో అత్యధికంగా పొగాకు పంట సాగు చేశారు. పండిన పంటను మొత్తాన్ని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రభుత్వమే న్యాయమైన రేటు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో రైతు సంఘం ప్రతినిధి బృందం డిఆర్ఓ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం సమర్పించారు వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ తోపాటుజిల్లా సహాయ కార్యదర్శులు కోటకొండ సూరి, కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలలో వేసిన పొగాకు పంటను కొనడంలో పొగాకు కంపనీలు రైతులను తీవ్రంగా మోసం చేశాయని వారు విమర్శించారు రైతులందరినీ పొగాకు వేయమని ప్రోత్సహించి ఇప్పుడు పండిన పంటలు కొనుగోలు చేయకపోవడం తప్ప మరొకటి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తెల్లబర్రి, నల్ల బర్రి పొగాకు గురించి మాత్రమే మాట్లాడుతున్నారు తప్ప రాయలసీమ అందులో కర్నూలు జిల్లాలో వేసిన సూరు సిగరెట్టు సిరి పంటల గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమని వారు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణ మే పొగాకు పంటను కొనుగోలు చేయుటకు కోనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల దగ్గర ఉన్న పొగాకును పూర్తి గా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పొగాకు రైతు లందరినీ కూడ గట్టీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం స్వీకరించిన డిఆర్ఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వరలక్ష్మి ని తక్షణమే ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సచివాలయ ఉద్యోగుల జీఓ న 5 రద్దు చేయాలి

**– జాయింట్ కలెక్టర్ డా. బి నవ్య కి వినతి పత్రం**



మనగళం, కర్నూలు :గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రజల సేవలో అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులపై బదిలీ ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించినది సంతోషదాయకం. అయితే, ఈ ప్రక్రియ మరింత న్యాయంగా, పారదర్శకంగా కొనసాగాలనే ఆశయంతో కొన్ని ముఖ్యమైన వినతులను కలెక్టర్ గారి దృష్టికి తీసుకొస్తున్నామని ఐ ఎన్ టీ యూ సి జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న, తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో వినతి పత్రం సమర్పించడం జరిగింది అని తెలిపారు. ఉద్యోగుల స్వగ్రామ మండలాన్ని పరిగణనలోకి తీసుకోకుండా బదిలీలు చేపట్టాలి, తద్వారా వారి సేవలు మరింత విస్తృతంగా ఉపయోగపడతాయని, సీనియార్టీ జాబితాను స్పష్టంగా విడుదల చేయాలి, తద్వారా బదిలీల్లో న్యాయం జరుగుతుంది, బదిలీలను మాన్యువల్ కౌన్సిలింగ్ పద్ధతిలో చేపట్టాలి, తద్వారా ఉద్యోగులు తగిన స్థలాన్ని ఎంపిక చేసుకునే అవకాశం కలుగుతుంది అని అలాగే రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా పూర్తిగా పారదర్శకంగా బదిలీలను నిర్వహించాలి, ఇది ఉద్యోగుల నమ్మకాన్ని పెంపొందిస్తుంది అని ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి, ఇది వారి ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడుతుంది అని తెలిపారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ లో అడిషనల్ కమీషనర్ జీవి కృష్ణ కు సచివాలయ ఉద్యోగుల బదిలీలు స్థానిక మండల జీఓ.5 ను రద్దు చేసి పై డిమాండు లు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న, నగర కార్యదర్శి ఆర్. ప్రతాప్,. కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి అనంత రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ వినతి సమర్పించిన వారిలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు, నగర అధ్యక్షుడు, అనంత రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ డీఐపిఆర్వో గా సిహెచ్.పురుషోత్తం



మనగళం, నంద్యాల : సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా సిహెచ్. పురుషోత్తం సోమవారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై నంద్యాల జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన డీఐపిఆర్వోకు అభినందనలు తెలియజేశారు.

## శ్రీశైలంలో బాంబులు, బుల్లెట్ల కలకలం



మనగలం : వాసవీ సత్రం ఎదురు డివైడర్పై లభ్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో బాంబులు, బుల్లెట్ల దొరకడం కలకలం రేగింది. ఆలయం సమీపంలోని వాసవీ సత్రం ఎదురుగా ఉన్న డివైడర్ పై ఇవాళ మధ్యాహ్నం కొందరు స్థానికులు ఓ సంచిని గమనించారు. అనుమానం వచ్చి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి శ్రీశైలం పోలీసులు, బాంబు స్క్వాడ్ సిబ్బంది చేరుకుని సంచిని తనిఖీ చేశారు. సంచిలో 9 పెద్ద బుల్లెట్లు, 4 చిన్న బుల్లెట్లు, 4 బాంబులు ఉన్నట్లు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని స్థానిక పోలీసుస్టేషన్ కు తరలించారు. సంచిలో బుల్లెట్లు ఎవరు వదిలి వళ్లి ఉంటారనే కోణంలో శ్రీశైలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దేవస్థానా నికి చెందిన సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు..

# భావితరాలకు స్ఫూర్తి ఒలంపిక్ జ్యోతి

**– నగర ప్రధాన కూడలిలలో ప్రారంభమైన ఒలంపిక్ పరుగు**
**– ఒలంపిక్ పరుగులో పాల్గొన్న 2500 మంది క్రీడాకారులు**



మనగళం, కర్నూలు :ఒలంపిక్స్ ఇచ్చిన స్ఫూర్తితో భావితరాలకు క్రీడల పట్ల చైతన్యం తెచ్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని కర్నూలు ఒలంపిక్ సంఘం చైర్మన్,మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ అభిప్రాయపడ్డారు.సోమవారం కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో అట్టహాసంగా ఒలంపిక్ రన్ వేడుకలను నిర్వహించారు. ముందుగా పాత నగరంలోని ఓల్డ్ టౌన్ నందు ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి ఆధ్వర్యంలో పరుగును ప్రారంభించారు.రెండవ కేంద్రమైన కర్నూలు అవుట్డోర్ స్టేడియం నందు మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్, నిర్వహణ కార్యదర్శి పి సునిల్ కుమార్, జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్రా రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు.మూడవ కూడలి అయిన ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డి.ఎస్.పి మెహబూబ్ భాష పరుగును ప్రారంభించారు. నాలుగవ ప్రాంతమైన బిర్లా గేట్ వద్ద ఉన్న కాన ఖజానా వద్ద జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, పి.ఈ.టి ల అధ్యక్షుడు జోసఫ్ లక్ష్మయ్య లు పరుగు ప్రారంభించారు. ఐదవ కూడలి అయిన చిన్నమ్మ సర్కిల్ వద్ద క్రీడా సంఘాల ప్రతినిధులు వేటరన్ సంఘం కార్యాదర్శి రవికుమార్, ఈశ్వర్ నాయుడు ల ఆధ్వర్యంలో పరుగున ప్రారంభించారు. అన్ని ప్రాంతాల్లో ప్రారంభమైన పరుగు రాజ్ విహార్ కు చేరుకొని అక్కడ సమూహంగా ఏర్పడి క్రీడా జ్యోతులతో అతిథులు కర్నూలు ఔట్ డోర్ స్టేడియం చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడా చైతన్యం నింపేందుకు గత 15 సంవత్సరాలకు గా కర్నూలు నగరంలో రాజకీయాలకు అతీతంగా ఒలంపిక్ పరుగును నిర్వహిస్తున్నామన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పరుగులో పాల్గొని విజయవంతం చేయడం ఆనందదాయకమన్నారు. క్రీడలకు కర్నూల్ పట్టింది పేరు అని,ఒలింపిక్ పరుగు నిర్వహణలో రాష్ట్రంలోనే కర్నూలు ప్రధమం అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ క్రీడాకారులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో ఎక్కడ చూసినా క్రీడాకారుడికి లభించిన గుర్తింపు ఏ ఇతరులకి లభించదని అన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శమంతకమని మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడ సాధనకు కేటాయి స్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల్లో పాల్గొని వాటి ద్వారా వచ్చే ప్రశంసా పత్రాలతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను సాధించవచ్చు అన్నారు. అనంతరం అంతర్ పాఠశాలల పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్య ప్రదర్శన చూపరులకు కనువిందు చేసాయి, విశేషంగా ఆకట్టుకున్నాయి. ఐదు ప్రాంతాల నుంచి సుమారు మూడు వేల మంది క్రీడాకారులు పరుగులో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షుడు దీప్తి , కన్వీనర్ యాని ప్రతాప్, కర్నూల్ బార్ కౌన్సిల్ అధ్యక్షులు హరినాధ్ చౌదరి, బాక్సింగ్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ స్కేటింగ్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఉషా శ్రీనివాసులు, పిఈటి లు సత్య, లోకేష్, శ్యామ్, ఆరిఫ్, జిల్లా తెక్వండొ సభ్యులు వీరేశ్ బాబు, శివ, విజయ డైరీ మేనేజర్, జిల అవోపా సభ్యులు, సాయి స్పోర్ట్స్ సెంటర్ క్రీడాకారులు, పలువురు పి ఈ టి లు క్రీడ సంఘాల ప్రతినిధులు క్రీడకారులు క్రీడాభిమానులు, పాల్గొని ఒలింపిక్ పరుగును జయప్రదం చేశారు.

# ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



మనగళం, కర్నూలు :గత 30 సంవత్సరాలుగా నగరంలో ఉన్నటువంటి ప్రజలందరికీ మురికిగా ఉన్న నీటిని ఫిల్టర్ చేసి మంచినీటిగా మార్చి ప్రజలందరికీ ఆరోగ్యమైన నీరును అందిస్తున్నామని, విపత్తు పరిస్థితులలో కూడా కరోనా మరియు వరదల సమయాలలో తమ ప్రాణాలకు తెగించి మా భార్య పిల్లలను సైతం పక్కన పెట్టి నగర ప్రజలకు విధులను నిర్వర్తించాము. మేము చేస్తున్నటువంటి పనిలో క్లోరెన్ ఆలము బ్లీచింగ్ కెమికల్స్ తో కూడినటువంటి పని కావున వాటి ప్రభావం వల్ల మా ఆరోగ్యం కూడా క్షీణిస్తుంది ఎముకలు మెత్తబడటం, పాములు కరిచి, విద్యుత్ ప్రమాదవశాత్తు మరణించినటువంటి కార్మికులు ఎందరో ఉన్నారన్నారు. అయినా కూటమి ప్రభుత్వం మాపై కనికరం చూపడం లేదన్నారు. గత ప్రభుత్వం మాకు అన్యాయం చేసింది 2019 వరకు టిడిపి ప్రభుత్వం హయాంలో పురపాలక సంఘాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే జీతం ఉండేది కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చి అన్యాయం చేసిందన్నారు. 15000 ఉన్నదాన్ని 21000, 18500 ఉన్నదాన్ని 24500 పారిశుద్ధ కార్మికులకు మాత్రమే పెంచి మున్సిపల్ ఇంజనీర్ కార్మికులమైన మాకు అన్యాయం చేసింది అందుకు రాష్ట్రంలో ఉన్న అందరితోపాటు ఇంజనీర్ కార్మికులమైన మేము మా కుటుంబ సభ్యులు అందరూ కూడా ఈ కూటమి ప్రభుత్వంకు ఓట్లు వేశామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ఇంకా మా కష్టాలు తీరుతాయి అని మొట్టమొదటగా పురపాలక శాఖ మంత్రి నారాయణ గారికి మున్సిపల్ ఇంజనీర్ కార్మికుల జీతభత్యాల విషయం మీద వినతి పత్రం ఇవ్వడంతో పాటు ప్రజాప్రతినిధులతో సహా రాష్ట్ర పరిపాలన సాగించే ప్రభుత్వ అధికారులకు కూడా ఇవ్వడం జరిగింది కానీ మా సమస్యలు ఎవ్వరు పట్టించుకోనందున తిరిగి తిరిగి విసిగి వేసారి సమ్మెకు పూనుకున్నాము. దాదాపుగా 44 రోజులుగా శాంతియుతంగా సమ్మెను కొనసాగిస్తున్నాము. మా ఇంజనీర్ కార్మికుల సమస్యలు ఇప్పటివరకు పరిష్కరించ నందు వలన మేము మా కార్యచరణలో భాగంగా సమ్మెతో పాటు ఇంజనీర్ కార్మికుల పెన్షన్ రాని అమ్మానాన్నలను అలాగే తల్లికి వందనం పడని కార్మికుల భార్యా పిల్లలతో సహా విడత వారిగా సమ్మెలో పాల్గొంటామని అవసరమైతే మొత్తం 40 వేల నుండి 50 వేల మంది కుటుంబాలతో సహా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మున్సిపల్ ఇంజనీర్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.

# దేశం కోసం తన ప్రాణాలు అర్పించిన మహానేతకు శత వందనాలు :- ఆదోని ఎమ్మెల్యే డా పీవీ పార్థసారధి...





మనగళం, కర్నూలు : ఈ రోజు ఆదోనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత జాతీయత భావజాలానికి మార్గదర్శకుడైన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి చిత్రపటానికి %మీూా% పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ ఈ “దేశాన్ని విభజన రాజకీయాల నుంచి కాపాడేందుకు, భారతీయత కోసం, జాతీయ సమగ్రత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానాయకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఆయన నినాదమైన ‘ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహీ చలేంగే’ అనే లక్ష్యం కోసం తన చివరి శ్వాస ఉన్నంత వరకు పోరాడారు అని తెలిపారు.” కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేయడం ద్వారా, దేశాన్ని ఒకతాటిపైకి తీసుకురావడం ద్వారా, ముఖర్జీ గారి కలలను ప్రధాని మోదీ సాకారం చేశారు. ఇది చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. అది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి బలమైన నాయకత్వం వల్ల సాధ్యమైంది. ప్రతి బిజెపి కార్యకర్త డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జీవితాన్ని అధ్యయనం చేయాలి. ఆయన త్యాగాల్ని మన గుండెల్లో దాచుకోవాలి. దేశం కోసం, జాతీయత కోసం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండే తత్వాన్ని అలవరచుకోవాలి అని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశాయ్ చంద్రన్న,జిల్లా మాజీ అధ్యక్షులు నీలకంఠ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్ ,జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ , అసెంబ్లీ కన్వీనర్ శ్రీరాములు,మండలాల అధ్యక్షులు నాగార్జున,మహదేవ్,భాషా,ఉషా రాజ్, గోపి , అడ్వకేట్ లోకేష్ ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతిని అరికట్టాలి

**– ప్రతి పేదవానికి ఇళ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలి**



మనగళం, నంద్యాల :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతిని అరికట్టి పథకాన్ని సక్రమంగా ఉపయోగించాలని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు నివాస యుగమైన ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాధాకృష్ణ అధ్యక్షతన నంద్యాల పట్టణంలోని నూనెపల్లి ఫ్లైఓవర్ దగ్గర నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం డిఆర్ఓ రామ్ నాయక్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ 2011వ సంవత్సరం నుండి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలో నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి వ్యవసాయ కూలీలు సరే నాకు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దశాబ్దాలుగా పేద ప్రజలకు సరైన తిండి పెట్టండి అని లేదా ఉపాధిని కల్పించాలని చేసిన పోరాటాల ఫలితమే ఈనాటి జాతీయ ఉపాధి హామీ పథకం అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనేక ప్రజా పోరాటాల ఫలితంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయఉపాధి హామీ పథకం తీసుకువచ్చింది అన్నారు. 2014 ఎలక్షన్ల కన్నా ముందు నరేంద్ర మోడీ పేద ప్రజల ఉపాధి కోసం కృషి చేస్తానని చెప్పి దాదాపు 30 కోట్ల జాబ్ కార్డు దారులు ఉండగా వారికోసం బడ్జెట్లో 80 వేల కోట్లు కేటాయించాల్సింది ఉండగా ప్రస్తుతం 26 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ కొత్త కొత్త నిబంధనల పేరుతో ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో అవినీతి జరుగుతుందనే దానికి ఉదాహరణ జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో జరిగిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకంలో అవినీతిని ఏ విధంగా చేయాలో చర్చించుకోవడం దారుణం అని ఈ విషయంపై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో పెండింగ్ బిల్లులు జనవరి నెల నుండి బకాయిలు ఉన్నాయన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి ఉపాధి కార్మికులకు వారి అకౌంట్లో జమ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని రైతుల భూములలో పని చేసే విధంగా మార్చాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ కూలీలకు రోజుకు 700 రూపాయలకు వేతనాన్ని పెంచాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ జాతీయ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టంగా మారిందంటే అందుకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల ఫలితమే అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో కేవలం పలికి వందనం పథకాన్ని మాత్రమే అమలు చేసి మిగిలిన పథకాల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెండ్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఆక్రమణలో ఉన్న రస్తా పోరంబోకు ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని భూములు లేని పేద ప్రజలకు పంచాలన్నారు. అలాగే గోస్పాడు మండలం శ్రీనివాసపురం గ్రామంలో 2009వ సంవత్సరంలో ఇచ్చిన ఇంటి పట్టాలకు రోడ్లు వేసి మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వి నారాయణ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, సిపిఐ ఆత్మకూరు తాలూకా కార్యదర్శి ప్రతాప్, మహానంది మండల సిపిఐ నాయకుడు ఆర్ సామేలు, మహిళా సంఘం పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, ఏ ఐ టి యు సి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, రాజేశ్వరయ్య, బుక్కాపురం భాష, లక్ష్మమ్మ, రమాబాయి, సులోచన, మాబ్బి, రహమత్ బి, తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : ఈ రోజు (23.06.2025) త్రయోదశి సందర్భంగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీ సేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 46 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర మరియు పశ్చిమబెంగాల్ నుంచి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను జరిపించబ డుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచా మృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకు మోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికా గుండంలోని శుద్ధజలం తో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీ శ్వర స్వామి వారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్లైన్ ద్వారా రూ.1,116/–లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.

చెల్లింపు చేయవచ్చు.

నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం కృత్తికా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (23.06.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంక కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది కాగా ఈ రోజు ( 23.06.2025) నుంచి ప్రతీ సోమవారం పంచమఠాలలో అభిషేకాది అర్చనలను జరిపించబడుతాయి. ఈ కార్యక్రమములో స్వామివార్ల ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, ఆలయ విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, స్వామివార్ల ఆలయ పర్యవేక్షకులు కె. శివప్రసాద్, ఆలయ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (22.06.2025) శ్రీ ఎస్ నటరాజ డాన్సు అకాడమీ, కడప జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, శ్రీగణనాథం, శివశివశంకరా, ఓం నమ:శివాయా, అయిగిరినందిని తదితర గీతాలకు హిమబిందు, సంగీత, జ్ఞానజ్యోత్స్న, జయశ్రీ, బాలయోగి సిరినందన, విజయబాబు తదితరులు నృత్య ప్రదర్శనను చేయనున్నారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి ఆయా కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# శ్రీశైలంలో ఇద్దరు శాశ్వత ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు



మనగళం శ్రీశైలం : గత నెల 27వ తేదీన చంద్రవతి కళ్యాణమండపంలో హుండీలెక్కింపు నిర్వహించబడింది. సదరు హుండీలెక్కింపుకు సంబంధించి రెండు సంచులలోని మొత్తమును బ్యాంకు నందు మ చేయకుండా దేవస్థానం క్యాషియర్ వద్ద భద్రపరచడం జరిగిందని, దీనివల్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని దేవస్థానానికి ఫిర్యాదు అందినది. సదరు ఫిర్యాదుకు స్పందనగా దేవస్థానం ఉన్నతాధికారులచేత అంతర్గత విచారణ చేపట్టడం జరిగింది. సదరు విచారణలో దేవస్థానంలో క్యాషియర్గా విధులు నిర్వవహించిన శ్రీ బి.శ్రీనివాసులు జూనియర్ అసిస్టెంట్ మరియు శ్రీహెచ్ మంజునాథ్, జూనియర్ అసిస్టెంట్లు సదరు విషయములో నిర్లక్ష్యంగా వ్యహరించినట్లు నిర్ధారించడం జరిగింది. సదరు విచారణ నివేదిక మేరకు క్రమశిక్షణా చర్యలలో భాగంగా దేవదాయ ధర్మదాయచట్టం ఆఫీస్ హోల్డర్స్ అండ్ సర్వెంట్స్ పనిష్మెంట్ రూల్స్ 1987 నందలి సెక్షన్ ప్రకారముగా వీరిరువురిని విధుల నుండి తాత్కాలికంగా నిలుపుదల (సస్పెన్షన్) చేయడమైనది. కాగా ప్రస్తుతం శ్రీ హెచ్ మంజునాథ్, జూనియర్ అసిస్టెంట్ వారు ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా కాణిపాక దేవస్థానమునకు బదిలీ కావడం జరిగింది. ప్రస్తుతం వీరు కాణిపాక దేవస్థానములో విధులు నిర్వహిస్తున్నారు. కావున ఈ సస్పెన్షన్ ఉత్తర్వులను కాణిపాక దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారి ద్వారా మంజునాథ్ వారికి అందజేయబడింది. సదరు సస్పెన్షన్ ఉత్తర్వులను వెంటనే అమలు చేయవలసినదిగా కూడా కాణిపాక దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిని కూడా కోరడం జరిగింది. తదుపరి ఇందు విషయమై వివరించునది ఏమనగా హుండీ లెక్కింపురోజున చంద్రవతి కల్యాణమండపంలో చిల్లర నాణెములు కలిగిన ఒక సంచిని సిబ్బంది మరిచిపోయినట్లుగా విచారణలో గుర్తించడం జరిగింది. ఈ సంచిని భద్రతా సిబ్బంది క్యాషియర్ వారికి అందజేసియున్నారు. అకౌంట్సు విభాగపు అధికారులు ఈ సంచిని పరిశీలించగా, అందులో చెల్లుబాటు కాని నాణెములు అనగా 10 పైసలు, 20 పైసలు, పావలా మరియు అర్ధరూపాయలు ఉన్నట్లుగా గమనించడం జరిగింది. అదేవిధంగా ఆ సంచిలోనే కొన్ని రూపాయ నాణెములు మరికొన్ని రెండు రూపాయల నాణెములు ఉన్నట్లుగా అధికారులు గుర్తించియున్నారు. దాంతో సంచిలోని చిల్లర నాణెములను వేరు పరిచి, సంబంధిత మొత్తమును ప్రత్యేకంగా సంచిలో భద్రపరిచి, సదరు సంచిని తిరిగి క్యాషియర్ ద్వారా అమ్మవారి ఆలయం నందు గల హుండీలో వేయడం జరిగింది. తదుపరి దేవస్థానం హుండీల లెక్కింపును ఎంతో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుంది. హుండీల లెక్కింపునంతా కూడా 360ఢీ డిగ్రీల నిడివితో సి.సి. కెమెరాల ద్వారా రికార్డు చేయబడుతుంది. హుండీల లెక్కింపు సమయంలో కూడా భద్రతా సిబ్బంది లెక్కింపు ప్రక్రియనంతా కూడా నిరంతరం కంట్రోల్ రూము నుంచి కూడా పర్యవేక్షిస్తుంటారు. అదేవిధంగా చంద్రవతి కల్యాణమండపంలో కూడా భద్రతా సిబ్బంది ప్రత్యేకంగా హుండీల లెక్కింపు ప్రక్రియను పరిశీలిస్తుంటారు. దేవస్థానంలోని వం విభాగాల యూనిట్ అధికారులకు, పర్యవేక్షకులకు ప్రత్యేక విధులు కేటాయించబడుతాయి. అధికారుల నిరంతర పర్యవేక్షణలోనే హుండీల లెక్కింపు జరిపించబడుతోంది. అదేవిధంగా నంద జిల్లా అసిస్టెంట్ కమీషనర్ వారి తరుపున దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ కూడా హుండీల లెక్కింపు హాజరవుతారు. కావున హుండీల లెక్కింపు జవాబుదారితనంతోను మరియూ పూర్తి పారదర్శకంగా నిర్వహించబడుతుందని తెలియజేయుచున్నాము.

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (23.06.2025) శ్రీ ఎస్ నటరాజ డాన్సు అకాడమీ, కడప జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శివతాండవం, మూషికవాహన, శివతాండవం, శివశివశంకరా, నమో నమో: శివాయ, హర హర శంభో తదితర గీతాలకు విజయ, అనిత, సంగీత, యోగి, శశి, హిమబిందు తదితరులు నృత్య ప్రదర్శనను చేయనున్నారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి ఆయా కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్తున్న సమాచార శాఖ డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్యకు ఘనంగా వీడ్కోలు

మనగళం, నంద్యాల :నూతనంగా నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుంచి డిపిఆర్ఓగా మరియు ఇన్చార్జి డిఐపిఆర్ఓగా సమర్థవంతంగా పనిచేసి అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన జే.మల్లికార్జునయ్యకు నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది సోమవారం కలెక్టరేట్లోని ఆ శాఖ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జునయ్య నుంచి నూతనంగా డిఐపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్లు ఆంజనేయులు, ఇఫ్తాకర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని వివరించారు. డిపిఆర్ఓ ఇక్కడ పనిచేసిన కాలంలో సమాచార శాఖకు అటు జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని, అలాగే శాఖలోని ఉన్నతాధికారుల మన్ననలు కూడా అందుకున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య మాట్లాడుతూ నూతన జిల్లాలో ఒడిదుడుకులను అధిగమించి జిల్లా ఉన్నతాధికారులు, డిఐపిఆర్ఓ, సిబ్బంది, మీడియా మిత్రుల సహకారంతో సమాచార శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలిగానన్నారు. ప్రతీఒక్కరి సహకారం వల్లే విజయవంతంగా విధులను నిర్వహించామని, ఇక్కడ చేసిన సేవలు ఎంతో సంతృప్తినిచ్చాయని, ఇందుకు సమష్టి కృషే కారణమని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే ఎవరికైనా గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా శాఖాపరంగా తన అనుభవాలను సిబ్బందితో పంచుకున్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బంది, మీడియా మిత్రులు ప్రతీ ఒక్కరికీ ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం


తెలుగు కథకు ప్రపంచ
గుర్తింపు తెచ్చిన పాలగుమ్మి

తెలుగు కథా సాహిత్యంలో ప్రముఖ రచయిత పాలగుమ్మి పద్మరాజు. అయన తన జీవిత కాలమంతా రచనలతోనే జీవనం సాగించారు. పాలగుమ్మి పద్మరాజు 1915 జూన్ 24న పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలంలోని తిరుపతిపురంలో జన్మించారు. విద్యాభ్యాసం స్వస్థలంలోనూ, ఇతర ప్రాంతాల లోనూ పూర్తి చేసుకున్న ఆయన 1939వ సంవత్సరం నుండి 1952 వరకు కాకినాడలోని పీ.ఆర్. ప్రభుత్వ కళాశాలలో సైన్సు లెక్చరర్‌గా విధులు నిర్వహించారు.తన పంతొమ్మిదో యేట నుంచే రచనలు మొదలు పెట్టారు. మొదట ఛందోబద్ధంగా పద్యాలు రాసి తర్వాత వచనం లోకి వచ్చారు. పాలగుమ్మి పద్మరాజు తన సాహిత్య జీవన యానంలో 60 కథలు, ఎనిమిది నవలలు, 30 కవితలు... ఇంకా లెక్కలేనన్ని నాటికలు మరియు నాటకాలను రచించారు. ఆయన రాసిన 60 కథలలో గాలివాన, పడవ ప్రయాణం, ఎదురు చూసిన ముహూర్తం అనే మూడు సంపుటాలుగా వెలువడ్డాయి. తెలుగు మీద ఎంత పట్టు ఉందో ఇంగ్లిష్ మీద కూడా అంతే అధికారం ఉంది. అందుకే తాను రాసిన కథానికలను తానే ఆంగ్లంలోకి తర్జుమా చేసుకునే వారు. ఆ క్రమంలోనే 1958లో అంతర్జాతీయ కథానికల పోటీలో 'గాలివాన' కథ రాసి పంపితే బహుమతి వచ్చింది. "గాలివాన" తెలుగు కథను ప్రపంచ సాహితీ చరిత్రలో సగౌరవంగా నిలబెట్టిన ఘనత పాలగుమ్మికే చెందుతుంది. ఈ కథను ప్రపంచం లోని అనేక బాషలలోకి అనువదించారంటే ఆ నవల సాహితీ ప్రపంచంలో ఎంతగా పేరు తెచ్చుకుందో అర్థం అవుతుంది. అయన మొదటి కథ "సుబ్బి". ఎన్నో కథలు రాసినప్పటికీ వాటిలో ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చిన కథ "గాలివాన" మాత్రమే. ఈ కథ 1952వ సంవత్సరంలో న్యూయార్క్‌లోని "హెరాల్డ్ ట్రిబ్యూన్"వారు నిర్వహించిన ప్రపంచ కథల పోటీలలో రెండువ బహుమతిని గెలుచుకుంది. ఈ పోటీలకు మొత్తం 23 దేశాల నుంచి 59 కథలు ఎంపిక కాగా, అందులో భారత దేశం నుంచి మూడు కథలు ఎంపికవగా.. అందులో గాలివాన ఒకటి. అలా తెలుగు కథను ప్రపంచ సాహితీ చరిత్రలో సగౌరవంగా నిలబెట్టిన ఘనత పాలగుమ్మి పద్మరాజుకే చెందుతుంది. ఆయన రాసిన నవలలో బతికిన కాలేజీ, నల్లరేగడి, రామరాజ్యానికి రహదారి, రెండో అశోకుడి మూన్నాళ్ల పాలన మొదలైన రచనలు ముఖ్యమైనవి. ఆయన రాసిన కవితలు, పద్యాలు, పాటలు, కథానికలు, నవలలు. రేడియో నాటకాల గురించి అందరికీ తెలిసినా సినిమా రచనల గురించి చాలా మందికి తెలియదు. ఆయన సినిమా ప్రవేశం కృష్ణశాస్త్రి ద్వారా జరిగింది. నాటికే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు సినిమాలకు పాటలు రాస్తున్నారు. బిఎన్‌రెడ్డి సినిమా తీయాలనుకున్న సంగతి తెలిసి పద్మరాజుకు కబురు చేస్తే మద్రాసు వెళ్లారు. 1954వ సంవత్సరంలో ప్రముఖ తెలుగు సినిమా నిర్మాత బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, తాను వాహినీ పతాకం కింద నిర్మించిన "బంగారు పాప" అనే చిత్రానికి మాటలు రాయమని పద్మరాజును కోరారు. అప్పటి నుంచి దాదాపు మూడు దశాబ్దాల పాటు అనేక సినిమాలకు కథలు, పాటలు పాలగుమ్మి కలంనుంచి జాలు వారాయి. 'బంగారుపాప' సినిమాలో కోటయ్య పాత్ర ఎస్వి రంగారావుకు చాలా పేరు వచ్చింది. 'ఇటువంటి పాత్ర మళ్లీ నాకు దొరకలేదు' అని ఎన్నోసార్లు చాలామందితో సంబరంగా అనేవారట. ఆ తరవాత 'రంగుల రాట్నం' చిత్రానికి కథ మాటలు రాశారు. ఆ కథకు నంది అవార్డు వచ్చింది. రంగుల రాట్నం నటుడు చంద్రమోహన్ పాత్రకు ప్రాణం పోసి, ఆయనను చిత్ర సీమలో నిలబెట్టింది. తర్వాత భావ నారాయణ తీసిన 'గోపాలుడు భూపాలుడు' జానపద చిత్రానికి కథ, మాటలు అందించారు. మురారి నిర్మాణంలో వచ్చిన 'సీతామాలక్ష్మి' చిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. సినిమా అంటే అవగాహన ఉండి పాటలు, మాటలు, కథ, దర్శకత్వం, స్క్రీన్‌ప్లే, సంగీతం,.. అన్ని శాఖల లోనూ పని చేశారు. దేవుడిచ్చిన భర్త, బికారి రాముడు... చిత్రాలకు దర్శకత్వం వహించారు. మొత్తం 30కి పైగా సినిమాలకు పని చేశారు. ఎడిటింగ్, ప్రాసెసింగ్, బ్లాక్ అండ్ వైట్ నుంచి కలర్ దాకా అన్నీ చూసి నేర్చుకున్నారు. శ్రీరాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్ సినిమాకు పాటలు రాయడానికి కృష్ణశాస్త్రి రావడం కొంచెం ఆలస్యం అయితే పద్మరాజుతో ఒక పాట రాయించారు, అదే 'రాకోయీ అనకోని అతిథి'. అంతకు ముందే 'భక్త ప్రహ్లాద' చిత్రానికి 'జననీ వర దాయనీ భవానీ' అనే గీతం కూడా రచించారు. దాసరిగారితో చాలా సినిమాలు చేశారు. దాసరి, పద్మరాజును 'మా గురువు గారు' అనే వారు. దాసరి, పద్మరాజు వద్ద రైటర్‌గా పని చేశారు. దాసరి ఒకేసారి నాలుగైదు సినిమాలు తీయడం వల్ల పద్మరాజు సలహాలను ఎక్కువగా అడిగేవారు. తరువాత భక్త శబరి, బంగారు పంజరం లాంటి అనేక సినిమాలలో పాలగుమ్మి పనిచేసినా... తన సినిమాలు విమర్శకుల ప్రశంసలు పొందినా, వ్యాపారపరంగా నష్టాలను చవి చూశాయి. పాలగుమ్మి దర్శకుడిగా "బికారి రాముడు" అనే సినిమాను తీసినా అది కూడా విజయవంతం కాలేదు. ఆ తరువాత పాలగుమ్మి నవల "నల్లరేగడి"ని "మాఊరి కథ" అనే పేరుతోనూ, "పడవ ప్రయాణం" అనే కథను "స్త్రీ" పేరు తోనూ సినిమాలు తీశారు. సాహితీ వినీలాకాశంలో వెలుగులు విరజిమ్ముతూ, ప్రత్యేక గుర్తింపు పొందిన అచ్చ తెలుగు రచయిత పాలగుమ్మి పద్మరాజు 1983 ఫిబ్రవరి 27న మరణించారు.

## జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

మనగళం, కౌతాళం :బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో కౌతాళం మండల కేంద్రం నందు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 73 వ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులకు బిజెపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ పాల్గొని శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జనసంఘ్ నుంచి వచ్చిందని ఈరోజు బిజెపి దేశంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందంటే దానికి కృషి పట్టుదల శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి కృషి వల్లే జరిగిందని, ఆయన బాటలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీని అభివృద్ధి బాటలో నడిపిస్తూ ఉన్నారు. అదేవిధంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ సైద్ధాంతిక సిద్ధాంతమే భావితరాలకు స్ఫూర్తిగా చేసుకోవాలని విలువలు కలిగిన నాయకుడని వారి జీవన ప్రయాణం మరియు రాజకీయ నేపథ్యం ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న, బిజెపి నాయకులు రామచంద్ర, విజయ్,రమేష్,ఎల్లయ్య,రాజశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ సమాధుల గోడకు పునర్నిర్మాణము:



మన గళం డోన్ పట్టణము నందు క్రిస్టియన్ సమాధుల తోట నందు ప్రహరీ గోడ కూలడం జరిగినది. ఈ ప్రహరీ గోడ పునర్నిర్మాణం కొరకు వార్డు కౌన్సిలర్లు సుంకయ్య నాగేంద్ర లు వెంటనే పునర్నిర్మాణం చేయాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మరియు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ని కోరడం జరిగినది. త్వరలోనే కూలిన గోడకు వెంటనే పునర్నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఆదాం, జైపాల్, రత్నాలు బాబు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.



## శ్రీశైల దేవస్థానం, లోకకల్యాణార్థం





మనగళం శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (23.06.2025) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ఇకమీదట లోకకల్యాణార్థం ప్రతీ సోమవారం కూడా ఉదయం వేళలో పంచమఠాలలోని దేవతామూర్తులకు విశేషంగా అభిషేకాదిఅర్చనలను జరిపించడం జరుగుతుందన్నారు. క్షేత్రాన్ని సందర్శించే భక్తులు పంచమఠాలను కూడా దర్శించే విధంగా భక్తులలో అవగాహన కల్పిచేందుకు ఆయా చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. సాహిత్యములోనూ, చరిత్రపరంగానూ ఈ పంచమఠాలు ఎంతో ప్రసిద్ధిని పొందాయన్నారు. ముఖ్యంగా ఈ మఠాలు ధ్యానానికి, జపపారాయణలకు అనువైన స్థలాలుగా పేర్కొనబడ్డాయన్నారు. అదేవిధంగా ఈ మఠాలు విద్యాలయాలను, ప్రసూతి కేంద్రాలను నెలకొల్పి, వాటిని నిర్వహిస్తూ, సామాజిక సేవాపరంగా కూడా తమవంతు బాధ్యతను నిర్వర్తించాయి. ఆలయ నిర్వహణలో కూడా ఈ మఠాలు తమవంతు బాధ్యతను పోషించాయని పేర్కొన్నారు. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి.

లోకకల్యాణార్థం పంచమఠాలలో ప్రతీసోమవారం
విశేష పూజలు

శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. ఇంకా ఈ మఠాలు విద్యాలయాలను, ప్రసూతి కేంద్రాలను నెలకొల్పి, వాటిని నిర్వహిస్తూ, సామాజిక సేవాపరంగా కూడా తమవంతు బాధ్యతను నిర్వర్తించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. కాగా ఈ మఠాలన్నీ కూడా ధ్యాన కేంద్రాలుగా కూడా పేరొందాయని చెప్పబడుతోంది. ఈ మఠాలలో ఆచరించే జపాలు, పారాయణలు విశేష ఫలితాన్నిస్తాయని చెబుతారు. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించబడుతున్నాయి. రేపటి నుంచి (23.06.2025) ప్రతీసోమవారం ఉదయం ఘంటామఠంలోని ఘంటా సిద్ధేశ్వరస్వామికి,భీమశంకరమఠంలోని భీమశంకరస్వామికి, విభూతిమఠం, రుద్రాక్షమఠంలోని శివలింగాలకు, సారంగధరమఠంలోని సారంగసిద్ధేశ్వరుడికి విశేష అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడుతాయి. లోక కల్యాణం కోసం ఈ పూజాదికాలు జరిపించడం జరుగుతుంది. రేపు ఉదయం గం. 7.00 లకు ఈ పూజాదికాలు ప్రారంభించడుతాయి. కావున భక్తులందరు కూడా ఈ పూజాదికాలను దర్శించి తరించవలసినదిగా కోరుచున్నాము.

## కోడుమూరు నియోజవర్గ జనసేన నాయకుడు ఆకేపోగు రాంబాబును పరామర్శించిన సంధ్య విక్రమ్ కుమార్

మన గళం కోడుమూరు: కర్నూలు ఆధ్యా హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కోడుమూరు నియోజవర్గ జనసేన నాయకులు ఆకేపోగు రాంబాబును పరామర్శించిన సంధ్య విక్రమ్ కుమార్ ఈ సందర్భంగా వైద్యులతో రాంబాబు ఆరోగ్య విషయాలు కనుక్కున్నారు వైద్యులు మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం ఏర్పడిన సమస్య ఇప్పుడు తీవ్రమైందని తెలియజేశారు అనంతరం సంధ్య విక్రమ్ కుమార్ మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాల్సిందిగా డాక్టర్లను కోరారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని ఇచ్చారు



## పానీపూరి వాటర్ బాగున్నాయని తాగేస్తున్నారా..



మన గళం : సీజన్‌తో సంబంధం లేకుండా తినే ఫాస్ట్ ఫుడ్ ఏదైనా ఉందంటే అది పానీపూరీ. ఇదొక ఫాస్ట్ ఫుడ్. ఎండాకాలంలో సాయంత్రం కూడా స్ట్రీట్ ఫుడ్ సెంటర్ల వైపు చూస్తే పానీపూరీ బండ్ల క్యూ కనిపిస్తుంది. నలుగురైదుగురు వ్యక్తులు గోల్ గప్పాల కోసం ప్లేట్లు పట్టుకుని.. ఇలా ప్లేటులో పానీపూరీ పెడితే ఇలా మింగుతారు. హైదరాబాద్, ముంబై, బెంగళూరు వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో పానీపూరీ ప్రియులు ఎక్కువగా కనిపిస్తారు. ఒక ప్రదేశం దగ్గర రుచి బాగున్నప్పుడు, ఎంత దూరం వెళ్లి అయినా తింటారు. పానీపూరీ తిన్న తర్వాత చాలా మంది ఆ నీళ్లు తాగుతుంటారు. ఆ నీళ్లు ఆరోగ్యానికి మంచిది కాదని పరిశోధనలు చేసి షాకింగ్ నిజాలు భయటపెట్టారు. అదేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఆ నీరు ముదురు రంగులో కూడా లైట్ రంగులో ఉంటే యాసిడ్ కలిపినట్లేనట. పేపర్ కప్పుకు బదులు స్టీల్ బౌల్ లేదా గ్లాసులో నీళ్లు పోస్తే అంచుల చుట్టూ మరకలు ఏర్పడతాయి. మీరు కనుగొనలేకపోతే, మీరు పరిశీలన ద్వారా కనుగొనవచ్చు. అవి తాగిన తర్వాత, గొంతునొప్పి, చికాకు లేదా కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే, పానీపూరీ నీటిలో యాసిడ్ కలిపినట్లేఅని నిపుణులు అంటున్నారు. పానీపూరీని తీసుకున్న తర్వాత మీకు వాంతులు లేదా వికారం అనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించవచ్చు. అందుకే పిల్లలను పానీపూరీ వంటి వాటికి దూరంగా ఉంచడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## ఈ ఆకులు తిన్నారంటే డయాబెటిస్ పరార్..



మన గళం మన చుట్టూ ఎన్నో రకాల చెట్లు, మొక్కలు ఉంటాయి. ఈ చెట్లు, మొక్కల ఆకులు, పువ్వులు, పండ్లు ఆహారంతో సహా అనేక ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. చాలా వరకు ఆకులను జంతువులకు మేతగా వేస్తుంటారు. అనేక ఔషధ గుణాలు కలిగిన కొన్ని ఆకులు అనేక వ్యాధుల చికిత్సలో ఉపయోగపడతాయి. వాటిని సరిగ్గా ఎలా ఉపయోగించాలో కాస్త తెలుసుకుంటే చాలు. మరి ఆ ఆకులు ఏవో, ఎలా వాడాలో తెలుసుకుందాం. బే ఆకు: ఈ ఆకు ఆహార రుచిని పెంచుతుంది. అంతే కాదు గుండెని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. కడుపు నొప్పిని తగ్గించి, మలబద్ధకాన్ని తొలగిస్తుంది. అలాగే డయేరియా నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహానికి కూడా ఈ ఆకులు ప్రయోజనకరంగా ఉంటాయి. కరివేపాకు..: ఈ ఆకు ఆహారానికి మంచి సువాసన ఇవ్వడమే కాకుండా, గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. ఐరన్ పుష్కలంగా ఉండే ఈ ఆకు రక్తహీనతను తొలగిస్తుంది. అలాగే హిమోగ్లోబిన్‌ను పెంచుతుంది. రక్తహీనతతో బాధపడుతున్నట్లయితే ఈ ఆకులను తీసుకోవడం చాలా ముఖ్యం. కొత్తిమీర ఆకులు..: కొత్తిమీర వంట రుచిని, వాసనను మెరుగుపరచడమే కాకుండా విటమిన్లు ూ, జ, జు లను కూడా అందిస్తుంది. కొత్తిమీర తినడం వలన కంటి చూపును మెరుగుపడుతుంది. అలాగే రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. రక్త కణాలను ప్రభావవంతంగా చేస్తుంది. అలాగే రక్తాన్ని పెంచడానికి దోహదపడుతుంది. మెంతి ఆకులు..ాలామంది మెంతి ఆకు కూరను తినేందుకు ఇష్టపడరు. కానీ ఇది గుండెపోటుకు కారణమయ్యే కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మధుమేహాన్ని తగ్గిస్తుంది. అలాగే ఇన్సులిన్ స్రావాన్ని పెంచుతుంది. అంతే కాదు రక్తం గడ్డకట్టడాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

## ఒక్క మామిడి చెట్టుకు 5 ఏసీలు..!



మన గళం : ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. వేసవికాలం కావడంతో భానుడు భగ్గుమంటున్నాడు. దీంతో వేడిని తట్టుకునేందుకు చాలామంది ఏసీ గదుల్లో కాలం గడుపుతున్నారు. అయితే ఏసీలో ఎక్కువసేపు ఉండడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఎక్కువసేపు ఏసీలో ఉంటే కాళ్ళు నొప్పులు, కండరాలు పట్టేయడం వంటి సమస్యలు వస్తాయి. అలానే శ్వాసకోశ వ్యాధులతో బాధపడే వాళ్ళు ఏసీల్లో ఉండడం చాలా ప్రమాదకరం. అందుకే ఏసీల కంటే ఎక్కవ చల్లధనాన్ని అందిచే మామిడి చెట్టును ఈ ప్రకృతి మనకి అందించింది. ఐదు ఏసీలు 1000 గంటల సమయం పాటు అందించే చల్లధనాన్ని ఒక్క మామిడి చెట్టు అందించగలదని పలు అధ్యయనాల్లో వెల్లడైందని నిపుణులు తెలుపుతున్నారు. 50 సంవత్సరాలు వయసు కలిగిన మామిడి చెట్టు తన జీవితకాలంలో 81 టన్నుల కార్బన్ డయాక్సైడ్ పీల్చుకుంటుందని.. అలానే 271 టన్నుల ఆక్సిజన్‌ను విడుదల చేస్తుందని నిపుణులు పేర్కొన్నారు. కనుక క్లోరో ఫ్లోరో కార్బన్లను విడుదల చేసి పర్యావరణాన్ని నాశనం చేసే ఏసీల వాడకాన్ని తగ్గించమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలానే ఒక మామిడి చెట్టును పెంచి ఆరోగ్యకరమైన చల్లధనాన్ని ఆస్వాదించమని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

# ఈ పండ్లతో కొవ్వు కరగడం ఖాయం..



మన గళం అధిక కొలెస్ట్రాల్ సైలెంట్ కిల్లర్ లాంటిది. ఇది మెల్లగా మనిషి ప్రాణాన్ని తీసేస్తుంది. అయితే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగితే కచ్చితంగా మందులు వాడాలి. వీటితోపాటు అధిక కొవ్వు ఉన్న పదార్థాలు మరియు క్యాలరీలకు సంబంధించిన ఆహారం తీసుకోకూడదు. అలాంటివారు పీచు పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారం మరియు ఆహారంలో ధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ వేసవిలో ధాన్యాలు తినడంతో పాటు కొన్ని పండ్లను కూడా ఆహారంలో తీసుకుంటే శరీరంలో అధిక కొవ్వు కొద్ది రోజుల్లోనే కరిగిపోతుందట. మరి అవేంటో ఇప్పుడు మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. వేసవికాలంలో ఎక్కువగా లభించే పండ్లలో మామిడిపండు ఒకటి. ఈ మామిడి పండును తినడం వలన శరీరంలో ఉన్న అధిక కొలెస్ట్రాలను తగ్గించుకోవచ్చు. అయితే మామిడి పండులో చాలా ఉపయోగకరమైన విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ వంటివి ఇందులో అధికంగా ఉంటాయి. వీటి ద్వారా శరీరంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. అలాగే మామిడిపండ్లలో ఫైబర్ అధికంగా ఉండడం వలన ఇది జీర్ణ ఆరోగ్యాన్ని చక్కగా మెరుగుపరుస్తుంది. వేసవి కాలంలో అరటిపండును ప్రతిరోజు తినడం వలన రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. అలాగే అరటి పండ్లు , యాంటీ ఆక్సిడెంట్లు మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటివల్ల గుండె జబ్బులు వంటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పండిన బొప్పాయిలో పపైన్ అనే సమేళనం ఎక్కువగా ఉంటుంది. దీని ద్వారా జీర్ణ సమస్యల నుంచి విముక్తి కలుగుతుంది. వాటితోపాటు శరీరంలో అధిక కొలెస్ట్రాలను తగ్గించడానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది. అలాగే పండిన బొప్పాయిలో ఫైబర్ విటమిన్లు మరియు మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. దీని ద్వారా ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండు ద్రాక్షలో ఫ్యూనికాలాజిన్ మరియు పాలి ఫైనల్స్ అనే సమ్మేళనాలు ఇందులో ఉన్నాయి. వీటి ద్వారా ఎల్.డి.ఎల్ అనే కొలెస్ట్రాలను తగ్గించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఎండు ద్రాక్ష గుండెజబ్బులు వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. కొలెస్ట్రాలను తగ్గించడంలో ఉత్తమమైన పండు అంటే ఆపిల్ అని చెప్పాలి .అయితే ఈ ఆపిల్ పండులో కరిగే ఫైబర్ , ఫెక్టిన్ ఉంటుంది. ఇక ఇది ఎల్డిఎల్ అనే కొలెస్ట్రాల్ సాయిని తగ్గించడం కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. వీటితోపాటు దీనిలో ఆంటీ ఆక్సిడెంట్లు ఉండడం వలన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది. వేసవికాలంలో ద్రాక్షను ఎక్కువగా తీసుకోవడం వలన ఈ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఉండే అధిక కొలెస్ట్రాల్ సాయిని తగ్గించడానికి ఉపయోగపడుతుంది. అలాగే శరీరంలోని వాపులను కూడా ఇది తగ్గిస్తుంది.

# పోషకాలలకు నిలయం ఈ పండ్లు..



మన గళం : సూపర్ మార్కెట్లకు వెళ్లినప్పుడు లేదా పండ్ల దుకాణాల్లో మనకు అనేక రకాల పండ్లు దర్శనమిస్తుంటాయి. వాటిల్లో ప్రూన్స్ కూడా ఒకటి. ఇవి మనకు ఎక్కువగా డ్రై ఫ్రూట్స్ రూపంలో లభిస్తాయి. చూసేందుకు నల్లగా కిస్మిస్‌ల మాదిరిగా ఉంటాయి. కానీ సైజు కాస్త పెద్దవిగా ఉంటాయి. అయితే ఈ పండ్లను చాలా మంది చూసే ఉంటారు. కానీ ఇవి ఏమిటో చాలా మందికి తెలిసి ఉండదు. ఈ పండ్లను ప్రూన్స్ అంటారు. ప్లమ్స్‌ను ఎండబెట్టగా వచ్చే డ్రై ఫ్రూట్స్‌నే ప్రూన్స్ అంటారు. ఇవి పోషకాలకు నిలయంగా ఉంటాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రూన్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు కూడా చెబుతుంటారు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ప్రూన్స్‌లో ఉంటాయి. వీటిని రోజూ సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో తినవచ్చు. ఎన్నో లాభాలను పొందవచ్చు. ప్రూన్స్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. సాల్యుబుల్, ఇన్‌సాల్యుబుల్ ఫైబర్ రెండు రకాలు ఇందులో ఉంటాయి. ఇవి పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. ప్రూన్స్‌లో సహజసిద్ధమైన షుగర్ ఆల్కహాల్ అయిన సార్బిటాల్ అధికంగా ఉంటుంది. ఇది మైల్డ్ లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. అంటే సుఖ విరేచనం అయ్యేలా చేస్తుందన్నమాట. ప్రూన్స్‌ను తింటే మలబద్దకం అన్న సమస్యే ఉండదు. ప్రూన్స్‌లో ఉండే పాలిఫినాల్స్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పండ్లలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. అలాగే పొటాషియం, బోరాన్, మాంగనీస్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా మారుస్తాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కునేలా చేస్తాయి. 40 ఏళ్లకు పైబడిన వారు ప్రూన్స్‌ను తరచూ తింటుంటే ఎముకలు విరిగిపోకుండా దృఢంగా ఉంటాయి. ప్రూన్స్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో నియోక్లోరోజెనిక్, క్లోరోజెనిక్ యాసిడ్లు, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే ఫ్రీ ర్యాడికల్స్‌పై పోరాటం చేస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టాన్ని నివారించవచ్చు. దీని వల్ల గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల వచ్చే వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ప్రూన్స్‌లో అధికంగా ఉండే సాల్యుబుల్ ఫైబర్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. ఈ పండ్లలో ఉండే పొటాషియం బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ స్ట్రోక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ప్రూన్స్ తినేందుకు తియ్యగా ఉన్నప్పటికీ ఇవి చాలా తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటాయి. అందువల్ల ప్రూన్స్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ప్రూన్స్‌లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను నిరభ్యంతరంగా తినవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. ప్రూన్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ వల్ల ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా ప్రూన్స్‌తో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. డైటిషియన్లు చెబుతున్న ప్రకారం రోజుకు 4 నుంచి 6 ప్రూన్స్‌ను తింటున్నా చాలు ఎన్నో లాభాలు కలుగుతాయని అంటున్నారు.



# కొత్తిమీర జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!

మన గళం : కొత్తిమీరను మనం రోజూ చేసే వంటల్లో వేస్తుంటాం. కూరల్లో ఎక్కువగా కొత్తిమీరను చివర్లో అలంకరణ కోసం వేస్తారు. కానీ ఆరోగ్య ప్రయోజనాలను అందించడంలో కొత్తిమీరను మించింది లేదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. కొత్తిమీర మనకు అనేక లాభాలను అందిస్తుంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు కొత్తిమీరలో ఉంటాయి. కొత్తిమీరను రోజూ ఉదయం పరగడుపునే జ్యూస్‌లా తయారు చేసి తాగాలని, దీంతో ఎంతో మేలు కలుగుతుందని చెబుతున్నారు. కొత్తిమీరలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు సి, ఎ, ఇలతోపాటు పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. కొత్తిమీర ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. కొత్తిమీరలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి పలు రకాల బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. కొత్తిమీర జ్యూస్‌ను తాగితే సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే సేవిస్తుంటే శరరీంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కొత్తిమీరలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. హైబీపీ ఉన్నవారికి కొత్తిమీర జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. కొత్తిమీర జ్యూస్‌ను సేవించడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణ శక్తిని మెరుగు పరుస్తాయి. అజీర్తిని తగ్గిస్తాయి. గ్యాస్, కడుపు ఉబ్బరం, పొట్టలో ఉండే అసౌకర్యం తగ్గిపోతాయి. కొత్తిమీర ఆకుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు జీర్ణ వ్యవస్థలో ఉండే చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో విరేచనాలు తగ్గుతాయి. అలాగే మలబద్దకం నుంచి కూడా బయట పడవచ్చు. షుగర్ ఉన్నవారికి కూడా ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీన్ని రోజూ తాగితే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవడంతోపాటు శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ సమస్య ఉన్నవారు రోజూ కొత్తిమీర జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. కొత్తిమీరలో విటమిన్లు ఎ, సి, ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. కొత్తిమీర జ్యూస్‌ను సేవించడం వల్ల చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. కణాలు డ్యామేజ్ అవకుండా సురక్షితంగా ఉంటాయి. దీని వల్ల చర్మ కాంతి పెరుగుతుంది. సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. కొత్తిమీర ఆకుల్లో ఉన్న యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. చర్మంపై ఉండే వాపులను పోయేలా చేస్తాయి. దీంతో మొటిమలు, దద్దుర్లు, ఇతర చర్మ సమస్యలు తగ్గుతాయి. కొత్తిమీర ఆకుల్లో ఉండే క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా కొత్తిమీర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక ఈ జ్యూస్‌ను సేవించడం మరిచిపోకండి.



## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో భారీగా పెరగనున్న ముడి చమురు ధరలు..!

మన గళం : పశ్చియాసియాలో ఉద్రిక్తతలు రోజు రోజుకు మరింత తీవ్రమవుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధంలో అమెరికా ప్రవేశించి అణుస్థావరాలను ధ్వంసం చేసింది. దాంతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొత్త మలుపు తీసుకోగా.. ఇది భారత జీడీపీని ప్రభావితం చేసే అవకాశం ఉందని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ అంచనా వేసింది. వాస్తవానికి అమెరికా దాడుల తర్వాత హర్మూజ్ జలసంధిని మూసివేసేందుకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో ముడి చమురు ధరలు 10 డాలర్లు పెరిగితే.. భారతదేశ నికర చమురు దిగుమతులు దాదాపు 13 నుంచి 14 డాలర్లకు వరకు పెరుగుతాయని ఐసీఆర్ఏ అంచనా వేసింది. ఫలితంగా భారతదేశ కరెంట్ ఖాతా లోటు జీడీపీలో 0.3 శాతం పెరుగుతుంది. కరెంట్ ఖాతా లోటు అనేది ఒక దేశ కరెంట్ ఖాతాలో దిగుమతులు-ఎగుమతుల మధ్య అసమతుల్యతను సూచిస్తుంది. ఎగుమతుల కంటే దిగుమతులపై ఎక్కువ డబ్బు ఖర్చు చేసే పరిస్థితి ఎదురవుతుంది. 2026 ఆర్థిక సంవత్సరంలో ముడి చమురు సగటు ధర బ్యారెల్‌కు 80 నుంచి 90 డాలర్ల వరకు పెరిగితే.. కరెంట్ కాతా లోటు ప్రస్తుత జీడీపీ అంచనా నుంచి జీడీపీలో 1.5 నుంచి 1.6 శా వరకు పెరిగే అవకాశం ఉందని రేటింగ్ సంస్థ పేర్కొంది. ఇది ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెస్తుంది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఈ వివాదం జూన్ 13న మొదలైందని నివేదిక తెలిపింది. ఆ తర్వాత ముడి చమురు ధర బ్యారెల్‌కు 64 నుంచి 65 డాలర్లుగా ఉన్న ధర 74 నుంచి 75 డాలర్ల వరకు పెరిగింది. అమెరికా రంగ ప్రవేశంతో ఇరాన్ హర్మూజ్ జలసంధిని మూసివేయనున్నట్లు ప్రకటించింది. దాంతో ప్రపంచ చమురు సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. హర్మూజ్ జలసంధి ప్రపంచంలోనే కీలకమైన సముద్రమార్గాల్లో ఒకటి. దాదాపు 20 మిలియన్స్ బ్యారెల్స్ ముడి చమురు, లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) మూడో వంతు ఇక్కడి నుంచే వెళ్తుంది. ఈ జలసంధి దాదాపు 30 మైళ్ల వెడల్పు ఉంటుంది. ఇరాన్-ఒమన్ మధ్య ఈ జలసంధి ఉంటుంది. అయితే, చమురు ధరల పెరుగుదల ప్రభావం



దిగుమతులకే పరిమితం కాదని ఐసీఆర్ఏ అంచనా వేసింది. ఇది టోకు ధరల సూచికలో 80 నుంచి 100 బేసిస్ పాయింట్లు, వినియోగదారుల ధరల సూచిక లో 20 నుంచి 30 బేసిస్ పాయింట్లు పెరిగేందుకు పరిస్థితులు దారి తీయవచ్చని చెప్పింది. భారత్ ఇరాక్, సౌదీ అరేబియా, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది. భారతదేశ ముడి చమురులో దాదాపు 45 నుంచి 50 శాతం వరకు హర్మూజ్ జలసంధి ద్వారా వస్తుంది. నేచురల్ భారత్ సహజవాయువులో 54శాతం హర్మూజ్ జలసంధి ద్వారానే వస్తుంది. ఎల్ఎన్‌జీలో ఎక్కువ భాగం ఖతార్, యూఏఈ నుంచి దిగుమతి అవుతుంది. ఈ క్రమంలో ఈ మార్గంలో సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే ఇంధన ధరలు పెరిగే అవకాశం ఉంటుంది.

## మధ్యప్రాచ్యంలో సంక్షోభం.. ఐదు నెలల గరిష్టానికి చమురు ధరలు

మన గళం : న్యూఢిల్లీ: ఇరాన్‌పై అమెరికా దాడుల నేపథ్యంలో ముడి చమురు ధరలు ఐదు నెలల గరిష్ట స్థాయికి చేరాయి. దీంతో ఆసియా మార్కెట్లు ఒడిదుడుకులకు లోనయ్యాయి. ఆదివారం తెల్లవారుజామున ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా భీకర దాడులు చేసిన విషయం తెలిసిందే. దీంతో మధ్యప్రాచ్యంలో తీవ్ర సంక్షోభం చోటుచేసుకున్నది. ప్రపంచ చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హర్మూజ్ జలసంధిని మూసివేయాలని ఇరాన్ నిర్ణయించింది. దీనికి ఆ దేశ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. అయితే ఈ విషయంపై దేశ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో చమురు సరఫరాపై సవత్రా ఆందోళనలు నెలకొన్నాయి. దీంతో పెట్టుబడిదారులు టెహ్రాన్ తదుపరి చర్యలపై దృష్టిసారించారు. తాజా పరిణామాలతో చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగాయి. ఈ ఏడాది జనవరి తర్వాత ఇది అత్యధికం. ప్రస్తుతం బ్రెంట్ ధర 2.7 శాతం పెరిగి బ్యారెల్‌కు 79.12 అమెరికన్ డాలర్ల వద్ద ఉన్నది. అయితే అమెరికా ముడి చమురు ధర 2.8 శాతం పెరిగి 75.98 డాలర్లకు చేరుకుంది. కాగా, షేర్ మార్కెట్లు కొంత ఒడిదుడుకులకు లోనయ్యాయి. ఎస్ అండ్ పీ 500 ఫ్యూచర్స్ 0.5 శాతం మధ్యస్థంగా మరియు నాస్డాక్ ఫ్యూచర్స్ 0.6 శాతం తగ్గాయి. అదేవిధంగా ఆసియా-పసిఫిక్ షేర్ల సూచీ 0.5 శాతం పడిపోయింది. జపాన్‌కు చెందిన నిక్కీ 0.9 శాతం తగ్గుదల నమోదచేసింది. యూరో స్టాక్స్ 50 ఫ్యూచర్స్ 0.7 శాతం నష్టపోగా, ఎఫ్‌టీఎస్ఈ ఫ్యూచర్స్ 0.5 శాతం, డాక్స్ ఫ్యూచర్స్ 0.7 శాతం పడిపోయాయి.

## త్వరలో సైన్యానికి సరికొత్త గన్స్.. డీఆర్డీవోకు భారీ ఆర్డర్ ఇచ్చిన సైన్యం..!



మన గళం : భారత సైనికులకు త్వరలో అత్యాధునిక గన్‌లు అందనున్నాయి. ప్రస్తుతం ఉపయోగిస్తున్న స్టెర్లింగ్ కార్బైన్‌ల స్థానంలో ఈ కొత్త గన్‌లను సైన్యం ఇవ్వనున్నది. క్లోజ్ క్వార్టర్ బ్యాటిల్ కార్బైన్‌లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. కొత్త అత్యాధునిక గన్‌ల తయారీ కోసం సైన్యం డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ , భారత్ ఫోర్జ్ లిమిటెడ్‌లకు ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీ రూ.2వేలకోట్ల విలువైన ఒప్పందానికి సంబంధించి డీఆర్డీవో, భారత్ ఫోర్జ్ లిమిటెడ్ ఎల్-1 బిడ్డర్స్‌గా ఎంపికయ్యాయి. కార్బైన్‌ను డీఆర్డీవో ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ భారత్ ఫోర్జ్ లిమిటెడ్ రూపొందించాయి. ఈ కార్బైన్‌ను భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ అయిన కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు చెందిన పుణే యూనిట్లో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నది. భారత సైన్యం ప్రస్తుతం 1940లో రూపొందించిన సబ్-మెషిన్ గన్ అయిన స్టెర్లింగ్ కార్బైన్‌ను ఉపయోగిస్తోంది. సైన్యం చాలా కాలంగా స్టెర్లింగ్ కార్బైన్‌ను భర్తీ చేయడానికి సిద్ధమవుతోంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితులకు స్టెర్లింగ్ కార్బైన్ సరిపోతదని సైన్యం భావించింది. ఈ క్రమంలోనే చాలారోజుల నుంచి క్లోజ్ క్వార్టర్ బ్యాటిల్ కార్బైన్స్ కోసం ప్రయత్నిస్తున్నది. పూణేలోని డీఆర్డీవో ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ కొత్త కార్బైన్‌ను రూపొందించాలని నిర్ణయించుకుంది. కార్బైన్ చిన్న, తేలికపాటి కార్బైన్ కావడంతో ఎన్‌కౌంటర్లలో ఖచ్చితమైన ప్రతిస్పందన ఇవ్వనుండగా.. ఇందులో అనేక ఆధునిక ఫీచర్స్ ఉన్నాయి. ఆప్టిక్స్, లేజర్ డిజిగ్నేటర్స్ తదితర యాక్సెసరీస్ డిజైన్‌ల ఇన్‌స్టాల్ చేయబడి ఉంటాయి. ఈ డీల్‌లో దాదాపు 4లక్షలకుపైగా గన్స్ తయారు చేసి సైన్యానికి అందించనున్నట్లు తెలుస్తున్నది.

## స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు..




మన గళం : పశ్చిమాసియాలోని ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధంలోని అమెరికా ప్రవేశించడం అంతర్జాతీయంగా భయానక వాతావరణం సృష్టిస్తోంది. దీంతో ప్రపంచ మార్కెట్లపై నెగిటివ్ ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా నష్టాలను మూటగట్టుకున్నాయి. దీంతో ఈ వారాన్ని సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో ప్రారంభించాయి. నిఫ్టీ 25 వేల మార్క్‌ను కోల్పోయింది (%దీబంఖఅవం చీవషం). గత శుక్రవారం ముగింపు (82, 408)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 700 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత నష్టాల్లోకి వెళ్లిపోయింది. ఒక దశలో దాదాపు వెయ్యి పాయింట్లు కోల్పోయి 81 ,476 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. అయితే మధ్యాహ్నం తర్వాత భారీ నష్టాల నుంచి సెన్సెక్స్ కాస్తా కోలుకుంది. చివరకు సెన్సెక్స్ 511 పాయింట్ల నష్టంతో 81, 896 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 140 పాయింట్ నష్టంతో 24, 971 వద్ద రోజును ముగించింది. మళ్లీ 25 వేల మార్క్‌ను కోల్పోయింది. సెన్సెక్స్‌లో పూనావాలా ఫిన్‌కార్ప్, కేఈఐ ఇండస్ట్రీస్, పాలీక్యాబ్, ఏంజెల్ వన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఆస్ట్రాల్ లిమిటెడ్, సైమన్స్, యునైటెడ్ స్పిరిట్స్, ఒరాకిల్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 211 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 193 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.75గా ఉంది.

## బంగారం కొనడానికి వెళ్తున్నారా.. వారంలో ఏ రోజు మంచిదో తెలుసుకోండి




మన గళం : బంగారానికి ఉండే డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. భారత దేశంలో దీనికి చాలా డిమాండ్ ఉంటుంది. ఎందుకంటే భారతాయ మహిళలు ఎక్కువగా బంగారాన్ని ఇష్టపడటమే కాకుండా వీరు బంగారు ఆభరణాలు ధరించడం కూడా తమ సాప్రదాయంలో ఒక భాగంగా భావిస్తారు. అదే విధంగా బంగారాన్ని తమ ఆస్తిగా కూడా భావిస్తారు. కష్టకాల సమయంలో ఇది వారికి చాలా ఉపయోగపడుతుంది అని వారి నమ్మిక. అందుకే మహిళలు ఎక్కువగా బంగారం కొనుగోలు చేయడానికి ఇష్టపడుతారు. ఇక కొంత మంది శుభకార్యలు, పెళ్లీల సమయంలో బంగారం కొనడానికి ఇష్టపడితే మరికొంత మంది మాత్రం దీనిని సమయం సందర్భం లేకుండా కొనుగోలు చేస్తుంటారు. అయితే మనం శు భకార్యాలకు సమయం, సందర్భం ఎలా ఎంచుకుంటాయో, బంగారం కొనుగోలుకు కూడా అలానే మంచి సమయం ఎంచుకోవాలని చెబుతున్నారు పండితులు. ఎందుకంటే ఇది శుభానికి ప్రతీక కాబట్టి, దీన్ని కొనుగోలు చేసే సమయం కూడా చాలా ముఖ్యం అంట. అందుకే పండితులు దీపావళి, అక్షయ తృతీయ వంటి పండుగల సమయంలో ప్రజలు బంగారాన్ని కొనుగోలు చేయడం చాలా శుభప్రదం అంటారు. అలాగే చాలా మంది ఈరోజుల్లో బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. అయితే ఇదే కాకుండా వారం రోజుల్లో బంగారాన్ని ఏరోజు కొటే కలిసి వస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. పండితులు, శాస్త్రాల ప్రకారం, బంగారం కొనడానికి గురు వారం లేదా, ఆది వారం చాలా మంచిదంట. ఎందుకంటే, బంగారం అనేది సూర్యుడు, బృహస్పతితో సంబంధం కలిగి ఉంటుంది. అందువలన ఈ రోజుల్లో బంగారం కొనడం వలన మీ జాతకం పై సానుకూల ప్రభావాన్ని చూపిస్తుంది. ముఖ్యంగా మీ జాతకంలోని గురు, సూర్య గ్రహాల స్థానాన్ని బలపరుస్తుంది అంటున్నారు పండితులు. అలాగే పుష్య నక్షత్రం కనిపించే రోజున బంగారం కొనడం కూడా చాలా శుభప్రదం. ఈ నక్షత్రంలో బంగారం కొనడం వల్ల లక్ష్మీదేవి ఆశీస్సులు, ఇంట్లో శ్రేయస్సు వస్తుందని ప్రజల నమ్మకం. అయితే శని వారం మాత్రం ఎట్టిపరిస్థితుల్లో బంగారం కొనుగోలుచేయకూడదంట. ఎందుకంటే శని, సూర్యులు బద్ధశత్రువులు. దీని వలన ఇంట్లో అశాంతి నెలకొంటుందంట.

## డయాగ్నోస్టిక్స్ సేవల్లోకి అమెజాన్

మన గళం : న్యూఢిల్లీ: ఈ- కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా.. తన ఆరోగ్య సేవల విభాగాన్ని మరింత విస్తరించింది. 'అమెజాన్ డయాగ్నోస్టిక్స్' పేరుతో హోమ్ సర్వీస్ సేవలను ఆదివారం ప్రారంభించింది. వినియోగదారులు ఆరోగ్య పరీక్షల కోసం అమెజాన్ యాప్‌లో బుక్ చేసుకుంటే ల్యాబ్ టెక్నీషియన్లు ఇంటికే వచ్చి రక్తం లేదా ఇతర శాంపిల్స్‌ను తీసుకునేలా ల్యాబ్ టెస్టుల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆరెంజ్ హెల్త్ ల్యాబ్స్ భాగస్వామ్యంతో అమెజాన్ ఈ సేవలను ప్రారంభించింది. అమెజాన్ డయాగ్నోస్టిక్స్‌తో 800కి పైగా ఆరోగ్య పరీక్షలకు బుకింగ్స్, అపాయింట్‌మెంట్స్‌తో పాటు డిజిటల్ ఫార్మాట్‌లో రిపోర్టులను పొందే సదుపాయాన్ని కల్పిస్తోంది. ప్రస్తుతం




హైదరాబాద్ సహా ముంబై, బెంగళూరు, ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా సహా 450కి పైగా పిన్‌కోడ్స్ పరిధిలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని అమెజాన్ తెలిపింది.

### 25,000 పైన నిలదొక్కుకోవడం అవశ్యం

మన గళం : నిఫ్టీ గత వారం ప్రారంభంలో కరెక్షన్‌కు లోనై మానసిక అవధి 25,000 కన్నా దిగజారినా కోలుకుని వారం మొత్తం మీద 390 పాయింట్ల లాభంతో 25,110 వద్ద ముగిసింది. ఆరు వారాల కన్సాలిడేషన్, సైడ్‌వేస్ ధోరణి అనంతరం బ్రేకౌట్ సాధించినందు వల్ల 25,000 స్థాయిలో పుల్‌బ్యాక్ రియాక్షన్‌కు ఆస్కారం ఉంది. అప్‌ట్రెండ్‌ను కొనసాగించాలంటే ఈ స్థాయి కన్నా పైన నిలదొక్కుకోవడం అవసరం. మిడ్‌క్యాప్-100, స్మాల్‌క్యాప్-100 సూచీలు సైతం మద్దతు స్థాయిల కన్నా పైనే ఉన్నాయి. మార్కెట్ గత మూడు వారాల్లో మందకొడిగానే అయినప్పటికీ నిలకడగా అప్‌ట్రెండ్ సాధిస్తోంది. ఇటీవల ఏర్పడిన టాప్ 25,200కి చేరువలో ఉంది. అయితే అమెరికన్ మార్కెట్లలో




బలహీన ట్రెండ్ కారణంగా ఈ వారంలో అప్రమత్తంగా ప్రారంభం కావచ్చు.

## భారత్ దిగుమతి ఖర్చు తగ్గించేందుకు పతంజలి మాస్టర్ ప్లాన్! మలేషియాతో ఒప్పందం




మన గళం : ముడి చమురు, బంగారంతో పాటు భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకునేది ముడి వంట నూనె. ఒక అంచనా ప్రకారం భారతదేశం వంట నూనె దిగుమతులు 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 104 బిలియన్ డాలర్లు అంటే 9 లక్షల కోట్ల రూపాయల వరకు ఉండవచ్చు. భారతదేశంలో వంట నూనెకు ఎంత డిమాండ్ ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఇండియాలో వంట నూనె ఉత్పత్తి మార్గాలను సద్వినియోగం చేసుకున్న తర్వాత కూడా భారత్ ఇంత పెద్ద మొత్తంలో ముడి వంట నూనెను దిగుమతి చేసుకుంది. ఇప్పుడు పతంజలి ఈ ఖర్చును తగ్గించే లేదా తొలగించే బాధ్యతను తీసుకుంది. పతంజలి మలేషియా ప్రభుత్వంతో పెద్ద ఒప్పందం కుదుర్చుకుంది. అక్కడి ప్రభుత్వం పామాయిల్ విత్తనాలను కూడా తీసుకుంటుంది. పతంజలి దానిని భారతదేశంలో ఉత్పత్తి చేస్తుంది. ఈ ఒప్పందం గురించి, భారత్‌కు కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

పతంజలి, మలేషియా మధ్య ఒప్పందం

మలేషియా ప్రభుత్వ సంస్థ సావిట్ కినాబాలు గ్రూప్ పతంజలితో 5 సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందం ప్రకారం.. మలేషియా కంపెనీ పతంజలికి 40 లక్షల పామాయిల్ విత్తనాలను సరఫరా చేస్తుంది. ఆ కంపెనీ ఇప్పటివరకు పతంజలికి 15 లక్షల టన్నుల పామాయిల్‌ను సరఫరా చేసింది. ఈ ఒప్పందం 2027 సంవత్సరంలో ముగుస్తుంది. ప్రత్యేకత ఏమిటంటే.., మలేషియా కంపెనీ ప్రతి సంవత్సరం పది మిలియన్లకు పైగా తాటి విత్తనాలను ప్రాసెస్ చేస్తుంది. ఉత్పత్తి ప్రదేశాన్ని వ్యవసాయ నిపుణులు సందర్శిస్తారు. నాటిన విత్తనాల నాణ్యతను పర్యవేక్షిస్తారు. మలేషియా ప్రభుత్వం పాల్ విత్తనాలను సరఫరా చేసే ఒప్పందంపై సంతకం చేయడం ఇదే మొదటిసారి.



# హిట్ లేకున్నా స్టార్ హోదాలోనే ఈ అమ్మడు!

మన గళం : టాపర్ కావలనుకొని నటి అయ్యింది కెరీర్‌లో సరైన హిట్ లేకున్నా స్టార్ హోదాలోనే ఈ అమ్మడు! ఆ అమ్మాయి చదువులో బ్రిలియంట్. స్కూల్‌లో ఉత్తమ విద్యార్థి. ఇంటర్మీడియెట్‌లోనూ క్లాస్ టాపర్. ఫేమస్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేట్ కూడా పూర్తి చేసింది. ఆ తర్వాత ఐఏఎస్ అవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంది. ఈ దిశగా అడుగులు కూడా వేసింది. కానీ, అనుకోకుండా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. అదీనూ టాలీవుడ్‌తోనే తెరంగేట్రం చేసింది. అయితే 11ఏళ్లుగా పెద్ద హిట్ లేకపోయినా, తెలుగు ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గానే కొనసాగుతోంది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరో కాదు రాశీ ఖన్నా 1990 నవంబర్ 30న పుట్టిన రాశీ ఖన్నా, ఢిల్లీలో చదువుకుంది. శ్రీరామ్ కాలేజ్ నుంచి ఇంగ్లిష్ లిటరేచర్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఓసారి ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశీ తన లక్ష్యం గురించి మాట్లాడింది. "చదువులో నేను బెస్ట్. అసలు నటిగా మారాలన్న ఆలోచనే ఎప్పుడూ రాలేదు. ఐఏఎస్ కావాలని నిర్ణయించుకున్నప్పుడు, అదృష్టం మళ్ళీ ఇలా సినిమాలవైపు తీసుకెళ్లింది" అని చెప్పింది. తన గాత్రం వల్ల మొదటగా సింగర్ అవాలనుకున్న రాశీ చివరికి యాక్టింగ్‌లోకి రావడం ఇంట్రెస్టింగ్ పాయింట్. రాశీ ఖన్నా మొదటగా ఒక అడ్వర్టైజింగ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా పనిచేసింది. అక్కడి నుంచి మోడలింగ్‌కు మారి ప్రముఖ బ్రాండ్‌లతో పని చేసింది. అదే సమయంలో దర్శకుడు శూజిత్ సిర్‌కార్ ఆమెను 'మద్రాస్ కేఫే' సినిమాలో జాన్ అబ్రహాంకి జోడీగా తీసుకున్నారు. ఆ సినిమా ద్వారా రాశీకి ఫస్ట్ బ్రేక్ వచ్చింది. స్క్రీన్‌పై తక్కువ టైమ్ ఉన్నా ఆమె పెర్ఫార్మెన్స్‌కు మంచి గుర్తింపు వచ్చింది. తెలుగులో ఊహలు గుసగుసలాడే : ఆ తర్వాత రాశీ ఖన్నా తన సినీ ప్రయాణాన్ని దక్షిణాదిలో కొనసాగించింది. తెలుగులో 'ఊహలు గుసగుసలాడే'తో తెరంగేట్రం చేసి, తమిళంలో 'ఇమ్మాయికల్ నోదిగల్', మలయాళంలో 'విలన్' సినిమాలతో ఎంట్రీ ఇచ్చింది. ఈ ప్రయాణంలో ఆమె చేసిన సినిమాలు 'బెంగాల్ టైగర్', 'జై లవకుశ', 'సుప్రీమ్', 'తొలి ప్రేమ', 'వెంకీ మామా', 'ప్రతి రోజు పండగే', 'సర్దార్', 'రుద్ర', 'ఫర్జీ'. ప్రతీ సినిమాలో ఆమె స్టైల్, పెర్ఫార్మెన్స్ ఆకట్టుకున్నా భారీ హిట్ మాత్రం అందలేదు.

# 'ఈ నగరానికి ఏమైంది' క్రేజీ బజ్- సీక్వెల్‌కు ముహూర్తం ఫిక్స్!

మన గళం : ఎవర్‌గ్రీన్ ఎంటర్‌టైనర్ అండ్ టాలీవుడ్ యూత్ ఆల్‌టైమ్ ఫేవరెట్ మూవీ 'ఈ నగరానికి ఏమైంది'. తరుణ్ భాస్కర్ ఈ సినిమాను తెరకెక్కించారు. 2018లో థియేటర్లలో రిలీజైన ఈ సినిమా అప్పట్లో ఎక్కువ మంది ఆడియెన్స్‌కు కనెక్ట్ అవ్వలేదు. కానీ సోషల్ మీడియా మీమ్స్ వల్ల ఈ సినిమా ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో 2023లో ఈ సినిమాను రీ రిలీజ్ చేశారు. రీ రిలీజ్‌లో దీనికి ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. ఇక డైరెక్టర్ తరుణ్ ఏ సినిమా ఫంక్షన్‌కు వెళ్లినా, ప్రెస్‌మీట్‌కు హాజరైనా 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ కావాలంటూ ఫ్యాన్స్ ఫుల్ డిమాండ్స్ వినిపించడం ప్రారంభించారు. తరుణ్ కూడా వీటికి ఫన్నీగా స్పందిస్తూ వచ్చారు. ఈ ఏడాది మార్చి?లో ఈ సినిమా సీక్వెల్ గురించి ఓ చిన్న హింట్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీలో పెట్టారు. తాజాగా తరుణ్ మళ్లీ తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్‌లో  కోసం ఆత్రుతగా ఉన్నా'? అంటూ ఓ ఫొటోను షేర్ చేశారు. ఈ పోస్ట్‌లో 'ఈ నగరానికి ఏమైంది' సినిమాకు సంబంధించిన నటీనటులు విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, సాయి సుశాంత్ రెడ్డి వెంకటేష్ కాకమనుతో సహా, టీమ్‌ను ట్యాగ్ చేశారు. దీంతో ఫ్యాన్స్‌లో సినిమా సీక్వెల్‌పై భారీ అంచనాలను పెంచుకుంటున్నారు. ఈ నెల 29న ఈ నగరానికి ఏమైంది సీక్వెల్ గురించి పక్కా ఒక అప్డేట్  అయితే 29న సినిమా సీక్వెల్ కన్ఫార్మ్ చేస్తారా? లేదంటే, ఏకంగా షూటింగే స్టార్ట్ చేస్తున్నారా? అని మరికొందరు అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ఏదేమైనా ఈ 29 కోసం తరుణ్‌తోపాటు ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురు చూస్తున్నారడంలో ఎలాంటి సందేహం



లేదు. మరి సీక్వెల్ గురించి క్లారిటీ రావాలంటే మనం కూడా 29దాకా వెయిట్ చేయాల్సిందే!

# ధనుష్.. జాతీయ పురస్కారంపై చిరంజీవి కీలక వ్యాఖ్యలు



మన గళం : దేవ పాత్రలో ధనుష్‌ని తప్ప ఎవరినీ ఊహించుకోలేం. ఓ సన్నివేశంలో బెగ్గర్ పాత్రలో ధనుష్‌ని గుర్తించలేకపోయా. అంతగా ఒదిగిపోయాడు. అంత స్టార్ ఇమేజ్ ఉండి ఇలాంటి క్యారెక్టర్ చేయగలిగే యాక్టర్ ఎవరైనా ఉన్నారంటే అది ఇండియాలో ధనుష్ ఒక్కరే. "దేవ పాత్రలో ధనుష్‌ని తప్ప ఎవరినీ ఊహించుకోలేం. ఓ సన్నివేశంలో బెగ్గర్ పాత్రలో ధనుష్‌ని గుర్తించలేకపోయా. అంతగా ఒదిగిపోయాడు. అంత స్టార్ ఇమేజ్ ఉండి ఇలాంటి క్యారెక్టర్ చేయగలిగే యాక్టర్ ఎవరైనా ఉన్నారంటే అది ఇండియాలో ధనుష్ ఒక్కరే. అంత నేచురల్‌గా క్యారెక్టర్‌లో ఇమిడిపోయారు. ఈ సినిమాతో తనకి బెస్ట్ యాక్టర్ అవార్డు రావాలి. తనకు అడ్వాన్స్ కంగ్రాజులేషన్స్ చెప్తున్నాను. ఆయనకు రాకపోతే అసలు నేషనల్ అవార్డు అనేదానికి అర్థమే లేదు. తనకి ఈ సినిమాకి అవార్డు వస్తే కనుక ప్రతి ఒక్కరికి గర్వకారణం" అని చిరంజీవి అన్నారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన 'కుబేర' సక్సెస్ సెలబ్రేషన్స్‌కు ఆయన అతిథిగా హాజరయ్యారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక కీలక పాత్రలో పోషించిన కుబేర' ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి హిట్ టాక్‌తో ముందుకెళ్తుంది. ఈ సందర్భంగా సక్సెస్ మీట్‌కి అతిథిగా హాజరైన చిరంజీవి మాట్లాడుతూ "కుబేర సక్సెస్ మీట్ నా సక్సెస్ మీట్‌లా అనిపిస్తుంది. అలాంటి ఆనందాన్ని ఇక్కడ పొందుతున్నాను. ఇక్కడ ఉన్నవాళ్లంతా నాకు కావలసిన వాళ్లే. ఈ టీమ్ మొహంలో ఆనందం చూస్తుంటే ఇది నా సక్సెస్‌లా అనిపిస్తోంది. ఇక్కడకి నేను గెస్ట్ గా రాలేదు. మీలో ఒకడిగా, ఆత్మీయుడుగా వచ్చాను. ఈ సినిమాకు ముందు నాగార్జున ఓసారి కలిశారు. కథ గురించి అడిగాను. ఇందులో ఒక డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. ధనుష్‌ది లీడ్ రోల్ అని చెప్పారు. ఎలా ఒప్పుకున్నావు అని అడిగా. డిఫరెంట్ రోల్ చేయాలని ఎక్కడో నాకే అనిపించింది. కొత్త వరవడికి రూట్ ఓపెన్ చేయాలనిపిస్తుంది. అలా ఈ సినిమా కుదిరింది.



# ఒకే ఒక్క ఛాన్స్ ఇవ్వమంటున్న ముద్దుగుమ్మ

మన గళం : మాలవిక మోహనన్ ఇచ్చిన స్టేట్మెంట్ ఇప్పుడు ఇండస్ట్రీలో ఏమా స్పీడ్ గా వైరల్ అవుతుంది. అందులోనూ రాజమౌళి పేరు ప్రస్తావించడంతో క్షణాల్లో స్పీడ్ అయింది వార్త. ఇంతకీ ఈ హాట్ బ్యూటీ జక్కన్న గురించి ఏమన్నారో ?? ది రాజా సాబ్ కోసం ఎన్నాళ్లుగానో వెయిట్ చేస్తున్నారు మాలవిక మోహనన్. నెక్స్ట్ లెవెల్ మూవీ అంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ప్రస్తావించారు. నెక్స్ట్ లెవెల్ మూవీ అంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ప్రస్తావించారు. రీసెంట్ గా రిలీజ్ అయిన టీజర్ లోను మాలవికకు మంచి సీన్స్ కనిపించాయి. టీజర్ లో జస్ట్ టీజ్ చేశారంతే పిక్చర్ అబ్బి బాకీ హై అంటున్నారు మాలవిక మోహనన్. నెక్స్ట్ లెవెల్ మూవీ అంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ప్రస్తావించారు. రీసెంట్ గా రిలీజ్ అయిన టీజర్ లోను మాలవికకు మంచి సీన్స్ కనిపించాయి. టీజర్ లో జస్ట్ టీజ్ చేశారంతే పిక్చర్ అబ్బి బాకీ హై అంటున్నారు మాలవిక మోహనన్. డార్లింగ్ తో పక్కా మాస్ మసాలా సాంగ్ లో స్టెప్పులు గ్యారెంటీగా ఉంటాయని చెబుతున్నారు. ది రాజా సాబ్ ఫ్యాన్స్ కి పండగలా ఉంటుందన్నది ఈ లేడీస్ తో ఇచ్చిన చిన్న హింట్ మాత్రమే. డార్లింగ్ తో పక్కా మాస్ మసాలా సాంగ్ లో స్టెప్పులు గ్యారెంటీగా ఉంటాయని చెబుతున్నారు.

## తనపై వచ్చిన విమర్శలపై బుమ్రా సంచలన కామెంట్స్


మన గళం : ఇంగ్లాండ్‌తో లీడ్స్‌లో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసిన భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కీలక కామెంట్స్ చేశారు. గాయాల నుంచి కొలుకొని తిరిగి వచ్చిన తరువాత తనపై విమర్శలు చేసిన వారిపై ఘాటుగా స్పందించాడు. విమర్శలను తాను పట్టించుకోనని, దేవుడు రాసినంతకాలం క్రికెట్ ఆడతానని చెప్పాడు. పోస్ట్ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బూమ్రా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'వాళు (విమర్శకులు) నా గురించి ఏం అంటారు, ఏం రాస్తారు అనే దానిపై నేను దృష్టి పెట్టను. నా లక్ష్యం ముఖ్యం. వాళ్లు నా పేరుని ఉపయోగించి హెడ్ లైన్స్ వేస్తారనే విషయం నాకు తెలుసు. కానీ అవి నా మైండ్‌లోకి రాకుండా చూసుకుంటాను. నాకు అలాంటి ఒత్తిళ్లు అవసరం లేదు. ప్రతిరోజూ నిద్రకు వెళ్లేముందు నేను నన్ను నేను ఓసారి ప్రశ్నించుకుంటాను. నేను నా వంద శాతం కష్టపడ్డానా అన్న ప్రశ్నకు అవునని సమాధానం వస్తే చాలు. నిశ్శబ్దంగా నిద్రపోతాను. ఇతరులు ఎలా ఆడమంటారో కాదు, నేను నమ్మిన విధంగానే ఆడతాను. నా ప్రిపరేషన్, నా ఆలోచనలు ఎప్పుడూ భారత్ కోసం ఆడాలనే తపనతోనే ఉంటాయి' అని బూమ్రా తెలిపారు. "గాయం అయిన ప్రతిసారి, 'ఇంకా బుమ్రా ఆడడు', 'ఇంకా ఆటకి దూరం' అంటూ ఊహాగానాలు వచ్చాయి. అయినా గడిచిన దశాబ్దంగా నేను అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతూనే ఉన్నాను. 'ఇప్పుడు కూడా బుమ్రా రిటైర్ అవుతాడు' అని ఇంకా కొంతమంది అంటున్నారు. ఎదురు చూస్తూ ఉండండి. నేను నా పని చేస్తూనే ఉంటాను. దేవుడు రాసినంతకాలం ఆట కొనసాగిస్తాను," అని బుమ్రా స్పష్టం చేశాడు. లీడ్స్‌లో బుమ్రా రికార్డులు లీడ్స్‌లో ఐదు వికెట్లను సాధించడం ద్వారా బుమ్రా రత దిగ్గజం కపిల్ దేవ్ సరసన చేరాడు. విదేశీ గడ్డపై ఆయన 12వ సారి 5వికెట్లు పడగొట్టడం ద్వారా ఈ ఘనత సాధించారు. అంతేకాకుండా సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో 150 టెస్టు వికెట్లు తీసిన మొదటి ఆసియా బౌలర్‌గా బుమ్రా రికార్డు సృష్టించాడు. ఇదిలా ఉండగా, లీడ్స్ లో మూడో రోజు భారత జట్టు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 90/2 వద్ద నిలిచింది. కేఎల్ రాహుల్ (47బి) అజేయంగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ (6బి) అతనితో పాటు క్రీజులో ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 471 పరుగులు చేయగా, ఇంగ్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది.



## ఓటములకు తెర.. భారత పురుషుల హాకీ జట్టుకు తొలి గెలుపు

మన గళం : ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ యూరోపియన్ అంచెలో భారత జట్టు వరుస ఓటముల పరంపరకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. అంట్వెర్ప్ (బెల్జియం): ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ యూరోపియన్ అంచెలో భారత జట్టు వరుస ఓటముల పరంపరకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. ఏడు పరాభవాల తర్వాత భారత జట్టు.. ఆదవారం జరిగిన మ్యాచ్‌లో 4–3తో బెల్జియంపై గెలిచి ఊరట విజయాన్ని దక్కించుకుంది. ఆట చివరి క్వార్టర్‌లో మరో రెండు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా 3–3తో ఉన్న సమంగా ఉన్నప్పటికీ పెనాల్టీ స్ట్రోక్ అవకాశాన్ని భారత సారథి హర్మన్‌ప్రీత్.. గోల్‌గా మలచడంతో మెన్ ఇన్ బ్లూ విజయదరహాసం చేసింది. పురుషుల జట్టు ఓటముల గండాన్ని అధిగమించినా అమ్మాయిలకు మాత్రం ఓటమి తప్పలేదు. శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్.. 0–2తో బెల్జియం చేతిలో ఓడి ఆరో పరాభవాన్ని మూటగట్టుకుంది.

## పురుషుల జట్టుకు టీమ్ టైటిల్ ఆసియా అండర్-23 రెజ్లింగ్



మన గళం : ఉంగ్ తావు (వియత్నాం): అండర్–23 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో మనోళ్లు పురుషుల ఫ్రీస్టయిల్ టీమ్ టైటిల్ దక్కించుకున్నారు. టోర్నీలో పురుషుల జట్టు ఆరు స్వర్ణాలు, ఒక రజత పతకంతో దుమ్ము రేపింది. మరోవైపు భారత మహిళలు కూడా టీమ్ టైటిల్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 10 విభాగాలలో.. మన మహిళలు ఒక్కో కేటగిరీలో ఒక పతకం గెలుచుకున్నారు. ఇక..గ్రీకో రోమన్ విభాగంలో భారత పురుషులు ఒక స్వర్ణం సహా 3 పతకాలు నెగ్గారు.

## భారత్‌కు ఏడు పతకాలు ఖాయం



మన గళం : తూర్పు ఆఫ్రికా దేశమైన సిషెల్స్‌లో జరుగుతున్న నేషనల్ డే బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత బాక్సర్లు దేశానికి ఏడు పతకాలు ఖాయం చేశారు. పురుషుల విభాగంలో ఆదిత్య ప్రతాప్ (65 కిలోలు), నీరజ్ (75 కి.), హిమాన్షు శర్మ (50 కి.), ఆషిష్ ముధ్షనియ (55 కి.), అన్మోల్ (60 కి.), కార్తీక్ దలాల్ (70 కి.) ఫైనల్ చేరి మెడల్స్ ఖాయం చేసుకున్నారు.

## చాన్సిస్తే కోచ్‌గా పనిచేస్తా



మన గళం : న్యూఢిల్లీ: భవిష్యత్‌లో టీమిండియా ప్రధాన కోచ్‌గా పనిచేయాలనుందని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ తెలిపాడు. అలాగే రాజకీయాల్లోకి వెళ్లాలన్న ఆసక్తి తనకెంతమాత్రం లేదని తేల్చాడు. '2013లో క్రికెట్ నుంచి తప్పుకొన్నాక బీసీసీఐ అధ్యక్షుడిగా పనిచేశా. నాకింకా 53 ఏళ్లే కాబట్టి భవిష్యత్ ఎలా ఉంటుందో చూద్దాం. నాకైతే కోచ్‌గా చేయాలని ఉంది. కోచ్ గంభీర్‌కు అంకితభావం ఎక్కువ. ఈ ఇంగ్లండ్ సిరీస్ అతడికి కీలకం కానుంది. ఇక రాజకీయాలపై ఎలాంటి ఆసక్తి లేదు. ముఖ్యమంత్రి పదవిస్తానన్నా అందులోకి వెళ్లను' అని గంగూలీ స్పష్టం చేశాడు. రోహిత్–కోహ్లీలకు అంత ఈజీకాదు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027లో జరిగే వన్డే వరల్డ్‌కప్ దాకా ఆడడం అంత సులువైన విషయం కాదని గంగూలీ అన్నాడు. 'వరల్డ్‌కప‌నకు ముందు భారత జట్టు సుమారు 27 వన్డేలు ఆడుతుంది. అంటే ఏడాదికి సుమారు 15 మ్యాచ్‌లు ఆడాల్సిరావడం వారిద్దరికీ కష్టమైన విషయం' అని సౌరవ్ చెప్పుకొచ్చాడు. మరోవైపు 2003 వన్డే వరల్డ్‌కప్ జట్టుకు ఎంపిక చేయనందుకు లక్ష్మణ్ తనతో మూడు నెలలపాటు మాట్లాడలేదని అప్పట్లో కెప్టెన్‌గా ఉన్న దాదా చెప్పాడు. ఆ వరల్డ్‌కప్‌లో లక్ష్మణ్ స్థానంలో దినేష్ మోంగియాను తీసుకున్నారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310